Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 11 Issue No :11 | మంగళవారం Tuesday | డిసెంబర్ 30, 2025 30 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఢిల్లీలో రెడ్ అలర్ట్

**విమాన సర్వీసులకు అంతరాయం**

న్యూఢిల్లీ : దేశ రాజధానిని పొగమంచు కప్పేసింది. అతి సమీపంలోని వాహనాలు సైతం కనిపించని పరిస్థితి ఎదురవడంతో వాతావరణ శాఖ ఢిల్లీలో రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి వాతావరణం దారుణంగా మారడంతో రోడ్డు, రైలు, వాయు మార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

- మిగతా 2లో..



# రాముడి కంట జాలువారిన కన్నీరు..!

## జిల్లా కేంద్రం మార్పుతో ఆవేదనకు లోనై...

- అందరూ ఉన్నా ఆగని కన్నీటి చుక్క..
- ఆనాడు అది పక్కా అన్నారు..ఈ నాడు లెక్క మారిందన్నారు
- ప్రతిపక్ష నేతగా ప్రజల్లో మాటిచ్చాడు..
- ప్రభుత్వాధి నేతగా పక్కగా జిల్లా మార్పు చేశారు..
- వైసీపీ ఇలాఖలో రాముడిది ఎదురులేని చెయ్యి..
- నేడు అదే రాముడి కి మొండి చెయ్యి చూపించడంతో...
- జిల్లాల విభజన గుండెల్లో రాముడి గుండెల్ని రగిల్చిందా...

(రామమోహన్ రెడ్డి)

రాముడి కంట కన్నీరు మారిపోయింది. కరుడు గట్టిన గుండె కూడా నేడు ఆవేదన చెందింది. ఇతరుల చేతిలో అవమానించపడితే అది రాజకీయ జ్ క్రీడ లో భాగం కాబట్టి అంత గా పట్టించుకోకుండా ఉంటారు.కానీ స్వపక్షములోనే స్వయానా అందరి బాధలు వినే పెద్దాయనే ఆవేదన చెందేలా చేయడం తో ఆగని కన్నీరు అందరిని ఆలోచన చేసేలా చేసింది. ఆ సంఘటన ఆ జిల్లా వాసులు కు తీరని వేదనను మిగిల్చింది. అదే రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మదిలో మంటలు లేపింది అందుకు ఆయన కంట కన్నీరు కారింది. ఎందుకా కన్నీరు... ఏమిటా కలత చెందడం అంటే ఈ వివరాలు తెలియాల్సిందే..



## రాయచోటి అభివృద్ధికి సీఎం చంద్రబాబు హామీ

- మంత్రి మండిపల్లిని పిలిపించి భరోసా ఇచ్చిన సీఎం
- రాయచోటి అభివృద్ధికి పూర్తి మద్దతు తెలిపిన సీఎం.
- మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెంనాయుడు సమక్షంలో సీఎం చంద్రబాబు నాయుడుతో మంత్రి మండిపల్లి భేటీ.
- రాయచోటిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక మమకారం ఉంది
- మంత్రి మండిపల్లి

2 లో..



## ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

- సజీవదహనం అయిన చంద్రశేఖర్
- బ్యాగులో నోట్లకట్టలు, బంగారం లభ్యం

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగి, ప్రమాదంలో రెండు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70) అనే వ్యక్తి సజీవ దహనమయ్యారు. మృతుడికి చెందిన బ్యాగులో భారీగా నగదు, బంగారం ఉన్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. చంద్రశేఖర్ కుటుంబసభ్యుల సమక్షంలో బ్యాగును తెరిచి చూడగా రూ.5.80లక్షల నగదు, బంగారం ఉన్నట్లు నిర్ధరించారు. చాలా వరకు నోట్లకట్టలు కాలిపోయి ఉన్నాయి.



### మహిళలకు రక్షణకు పెద్దపీట

- మత్తు పదార్ధాల రవాణా, సెల్‌ఫోన్లు రికవరీలో పురోగతి
- సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు కృషి
- 2025 వార్షిక నేర నివేదిక విడుదలలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా

## ఏపిలో తగ్గిన క్రైమ్ రేటు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను సోమవారం ఏపీ డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..

మహిళలకు రక్షణ, మత్తు పదార్ధాల రవాణా, సెల్ ఫోన్లు రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు.

2 -మిగతా..



### మంతెన సత్యనారాయణరాజుకు కీలక పదవి..

- ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రము ఖ ప్రకృతి వైద్య రంగ నిపుణులు.. డాక్టర్ మంతెన సత్యనారాయణరాజును ఆంధ్ర్ ప్రదేశ్ ప్రభుత్వం కీలక పదవిలో నియ మించింది. ఏపీ ప్రభుత్వ ప్రక ృతి వైద్య సలహాదారుగా మంతెన సత్యనారా యణరాజు నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

- మిగతా 2లో..

## ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు,చేర్పులు

**17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడి**

- సాంఘిక సంక్షేమ శాఖలో రుణ గ్రహీతలకు ఉపశమనం
- ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు
- రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు

- మిగతా 2లో..



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రజల నుంచి వచ్చిన ఫిర్యా దుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు మంత్రులు తెలిపారు. క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి

- ఎనిమిది అడుగులు ఎంతో అద్భుత బిల్డింగ్
- ఏమిటయ్యా ఇదంటే ఎన్నో వంకలు
- కృష్ణుని మాయలో కొత్త వింతలు...
- సిటీ ప్లానర్ మాటలన్ని చిత్తు కాగితాలకే పరిమితమయ్యాయా...!
- అక్రమ నిర్మాణాలు అడ్డుకుంటామన్నది అంతా ఆమ్యామ్యానేనా...?
- కాసులిస్తే ఏ కట్టడమైన సక్రమం అవుతుందా...
- ఏసీబీ భయంతో డీసీపీ బోస్ ఏది చూడరా...
- అక్రమ నిర్మాణాలు అధికమయ్యాయని ఆ అధికారులపై చర్యలు తీసుకున్నారు...
- ప్రసాదాల ప్రదీప్ దే ఇంకా పెత్తనం నడుస్తుందా...!
- పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఇంత పక్కాగా అక్రమాలకు ప్లాన్ లిస్తారా..
- సామాన్యుడికే అన్ని చట్టాలు..
- బ్యాంక్ మేనేజర్లు, ఏసీబీ వారికి మున్సిపల్ చట్టాలు వేరే ఉంటాయా...
- పట్టణ ప్రణాళిక శాఖ ఇలానేనా ఉండేది...
- సందు గొందుకు ఓ స్లాబ్..స్లాబ్ స్లాబ్‌కు ఓ సొల్లు పురాణమా...?
- బిల్డర్ లే బ్రోకరవుతుంటుంటే...
- ఇది అక్రమ కట్టడమా..సక్రమ కట్టడమా...

# సెలవచ్చింది స్లాబ్ పడింది..!



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :

సెలవు రోజు వచ్చిందంటే చక చక స్లాబ్ లు వెయిస్తూ సంచులు నింపుకుంటున్న ఉదంతాలు బెజవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని విజయవాడ పశ్చిమనియోజకవర్గ పరిధిలో చోటుచేసుకుం టున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. అవినీతికి అలవాటు పడ్డ అధికారులు అడుగడునా తమ నిర్లక్ష్య ధోరణితో జీతాలు ఇస్తున్న మాతృ సంస్థ కు అన్యాయం చేసి అక్రమ కట్టడాలకు ఆజ్యం పోస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండు నెలల క్రితం హడావిడి చేసి అక్కడ అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాం...

ఇక్కడ కూడా చేశామని గొప్పగా పత్రిక ప్రకటన లు చూపించు కుని పక్కాగా కొంతమంది అవినీతి అధికారుల జేబులు నింపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలా కాక పోతే కారు కూడా వెళ్లని దారిలో పక్కాగ నిర్మాణాలు చేపడుతుంటే చూస్తూ ఓ బిల్డర్ లాగా మాట్లాడుతున్న అధికారుల తీరు చూస్తుంటే అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 40 డివిజన్ చర్చిరోడ్లో కనీస దారి కూడా లేక పోయినా లేని రోడ్లను చూపించి ప్లాన్ ఇచ్చి బిల్డింగ్ నిర్మాణం చేపట్టడానికి అనుమతులు మంజూరు చేసిన తీరు చూస్తుంటే కృష్ణుని మాయాజాలం ఏ విదంగా ఉంది.

2 పేజీలో..

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఉక్కుపాదం..

**విజయవాడలో కఠిన ఆంక్షలు**

- నగరంలోని అన్ని ఫ్లైఓవర్లను రాత్రిపూట మూసివేయనున్న పోలీసులు
- రోడ్లపై కేక్ కటింగ్‌లు, సంబరాలపై పూర్తిస్థాయి నిషేధం
- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- బైక్ విన్యాసాలు, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక నిఘా

2 లో



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో విజయవాడ నగరంలో పోలీసులు కఠిన ఆంక్షలు విధిం చారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా శాం తిభద్రతల పరిరక్షణకు పటిష్ఠమైన చర్యలు

ప్రజాభూమి
మంగళవారం, డిసెంబర్ 30, 2025


# సంపాదకీయం

## కెసిఆర్ మాటలకు చింతకాయలు రాలేనా ?



మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే..రాలుతయానే అంటారు మాజీ సిఎం కెసిఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్ధం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్లు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాం శమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఇ- కార్ రేసింగ్ తదిరఅ వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కెసిఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బిఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నా డేమో ..కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బిఆర్ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితా లు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టిం చిన ఉత్సాహంతో కెసిఆర్‌పై విరుచుకు పడు తున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కెసిఆర్ ..సై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహ బూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పడల్లా చంద్రబాబు బూచి చూపడం కెసిఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుం టారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబు తో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కెసిఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాల మూరు రంగారెడ్డిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అందుకేనేమో కెసిఆర్ కూడా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటా రు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయిం చుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉంది. తెలం గాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్య మంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెసిఆర్ సహా బిఆర్ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతం గా వ్యూహాలతో కాంగ్రెస్ కు బలం చేకూరుస్తు న్నారు. రాజకీయంగా తాను చేసిన పొర పాట్లను సరిదిద్దుకోవడానికి కెసిఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు. పొరపాట్లను గుర్తించి సరిది ద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగా లు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే కృష్ణాజ లాల పేరుతో రాజకీయానికి పావులు కదుపు తున్నారు. రాజకీయాల్లో అతిశయంతో పని చేస్తే ఓటమి తప్పదు. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను పాలకులుగా విస్మరించారు. ఇప్పడు ప్రజల కోసం అని బయలుదేరితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కెసిఆర్ మూర్ఖత్వమే అవుతుంది.

# రాముడి కంట జాలువారిన కన్నీరు...!

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి కడప జిల్లాలో మండి పల్లి రామప్రసాద్రెడ్డి ది ప్రత్యేక మైన రాజకీయ కుటుంబం. ఒక కార్య కార్యకర్త స్థాయి ఉంచి అంచెలంచెలుగా ఎదిగి వైఎస్సార్ జమానాలో కూడా ధీటుగా నిలబడి రాజకీయ రాయచోటి పాలకొండ్రాయుడు లాంటి నేతలున్న ప్రాంతం నుంచి మొదటి సారి ఎమ్మెల్యే గా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి గెలిచి మొదటి క్యాబినెట్ లోనే మంత్రి పదవి దక్కించుకుని ఈ 18 నెలల కాలంలో ప్రతిపక్ష పార్టీపై పదునెక్కిన మాటలతో విరుచుకు
పడేవాడు కానీ నేడు ఆయనకే దిక్కుతోచని స్థితిలో జిల్లా కేంద్రం మార్పు ఉండటంతో కన్నీరు కార్చక తప్పలేదు. గత ప్రభుత్వం లో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి జిల్లాల పునర్విభజన లో భాగంగా ఉమ్మడి పదమూడు జిల్లాలను
ఇరవై ఆరుజిల్లాల గా విభజన చేసి ఉమ్మడి కడప జిల్లాను ఒకటి వైఎస్సార్ జిల్లాగా కడప కేంద్రంగా రెండోవది అన్నమయ్య జిల్లా గా రాయచోటి కేంద్రం గా చేసి పాలన





సాగించడం జరిగింది. అయినా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలో కూడా వైసీపీ ఘోర పరాజయం పొందింది. అప్పటి ప్రతిపక్ష నేత, నేటి కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఎన్నికల ప్రచారంలో అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రం గా ఉంటుందని బహిరంగ సభలో ప్రకటించారు.

కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు తరువాత జిల్లాల పునర్విభజన సరిగా జరగలేదని ఇరవై ఆరు జిల్లాలను ఇరవై ఎనిమిది జిల్లాలుగా చేయడానికి మంత్రుల కమిటీ వేసి ప్రజల అభిప్రాయం కూడా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. కానీ నేడు క్యాబినెట్ లో అన్నమయ్య జిల్లా ను రాయచోటి నుండి మదనపల్లె కు మార్పు చేయడం తో ఆ జిల్లా వాసి జిల్లా కేంద్రమైన రాయచోటి ఎమ్మెల్యే అయిన మండిపల్లె రాం ప్రసాద్ రెడ్డి గుండె లో మంటలు రేగాయి.ఆ ఆవేదన అందరూ చూస్తుండగానే ఆయన కళ్ళలో నీరు బైటికి వచ్చేసింది. దీనిని చుసిన మీడియా ఆ జిల్లా , రాష్ట్ర ప్రజానీకం కూడా ఒక్కసారి నివ్వెరపోయేంత పని అయింది.మరి మండి పల్లి గుండెల్లో రేగిన మంట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలా చల్లార్చు తాడో వేచి చూడాల్సిందే..

## రాయచోటి అభివృద్ధికి సీఎం చంద్రబాబు హామీ

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** జిల్లాల పునర్విభజన అంశాలలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డినీ సీఎం చంద్రబాబు నాయుడు గారు భరోసా నిచ్చారు. ఈ నేపథ్యంలో సీఎంఓ నుండి ఫోన్ కాల్ రావడంతో, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. ఈ భేటీలో రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఉన్నారు. రాయచోటి అగ్రగామిగా నిలిచేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చారు. రాయచోటిపై తనకున్న అనుబంధం, మమకారం గురించి ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో రూపొందించిన ప్రణాళికల ప్రకారమే రాయచోటిని ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, పరిపాలనా సదుపాయాలతో రాయచోటి మరింత ముందుకు సాగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాయచోటిలో



మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు గారు మంత్రి మండిపల్లికి స్పష్టం చేశారు. రాయచోటి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తానని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఉక్కుపాదం..

తీసుకుంటున్నట్లు నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు వెల్లడించారు. ఈ నెల 31 రాత్రి వేడుకల సందర్భంగా నగరంలోని బెంజ్ సర్కిల్, కనకదుర్గ ఫ్లైఓవర్‌తో సహా అన్ని ఫ్లైఓవర్లను మూసివేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నిబంధన జనవరి 13వ తేదీ వరకు రాత్రి వేళల్లో అమలులో ఉంటుందని తెలిపారు.నూతన సంవత్సర సంబరాల పేరుతో రోడ్లపైకి వచ్చి కేకులు కట్ చేయడం, బాణసంచా కాల్చడం, గుంపులుగా చేరి హడావుడి చేయడం వంటివి పూర్తిగా నిషేధించినట్లు సీపీ తెలిపారు. ముఖ్యంగా యువత అతివేగంగా వాహనాలు నడపడం, బైక్‌లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం,



సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యం సృష్టించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ట్రిపుల్ రైడింగ్ చేసే వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో తమ ఇళ్ల వద్దే జరుపుకోవాలని సీపీ రాజశేఖర్ బాబు సూచించారు.

## ఢిల్లీలో రెడ్ అలర్ట్

ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలను దట్టమైన పొగమంచు కప్పేసిందని, ఉపగ్రహ చిత్రాల ద్వారా ఈ విషయం వెల్లడైందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కఠినమైన చర్యలు అమల్లోకి వచ్చాయి.సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచీ 403గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. వివేక్ విహార్ (460), ఆనంద్ విహార్ (459), రోహిణి (445), వజీర్‌పూర్ (444) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయిలు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామన్నారు. విజిబిలిటీ తగ్గిపోవడంతో రైలు, విమాన సర్వీసుల్లో జాప్యం నెలకొన్నట్లు అధికారులు వెల్లడించారు. తీవ్రమైన పొగమంచు వల్ల రాజధాని ఎక్స్‌ప్రెస్, వందేభారత్, జన శతాబ్దితో సహా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయన్నారు. ఢిల్లీ విమానాశ్రయం సైతం ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. విమానాల రద్దు, ప్రయాణ సమయాల్లో మార్పుల గురించి తెలుసుకోవడానికి తమ అధికారిక వెబ్‌సైట్లను తనిఖీ చేయాలని విమానయాన సంస్థలు ప్రయాణికులకు సూచించాయి. ప్రయాణికులు విమానాల సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సోమవారం అన్ని విమానయాన సంస్థలకు కస్టమర్ సపోర్ట్ ఫోన్ నంబర్‌లను విడుదల చేసింది.

## మంతెన సత్యనారాయణరాజుకు కీలక పదవి..

ప్రకృతి వైద్యంలో మంతెన సత్యనారాయణరాజు సలహాలు, సూచనలు తీసుకునేందుకు.. ఏపీ ప్రభుత్వం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. అయితే ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణరాజు జీతభత్యాలకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. వీటి కోసం ప్రత్యేకంగా మరో జీవో తీసుకురానున్నారు.

## సెలవచ్చింది స్లాబ్ పడింది...!

డీసీసీ బోస్ ఎంత హుందాగ ఉన్నాడో ప్రకటన లకు పరిమిత మైన పట్టణ ప్రణాళిక విభాగం ప్రధాన అధికారి ఏ విదంగా ప్లాన్ మంజూరు చేశారన్నది ఇక్కడ ప్రశ్నర్ధకంగా మారింది.వరుస సెలవులు వస్తే చాలు



బిల్డర్ లతో బేరాలు కుదుర్చుకుని భవంతుల నిర్మాణానికి తెరలేపుతున్న తీరు చూసి ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికయినా పట్టణ ప్రణాలిక అధికారులు పటిష్ట చర్యలు చేపడతారా లేక పత్తా లేకుండా పోతార అన్నది వేచి చూడాల్సిందే..

## ఎపిలో తగ్గిన క్రైమ్ రేటు

పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు. అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్పా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం, అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ పట్టుకున్నామన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు.



## ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు,చేర్పులు

ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు. గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జవనరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురవడం చర్చనీయాంశంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన సీఎం చంద్రబాబు మంత్రితో మాట్లాడారు. అలాగే రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా స్థాయి అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగింది. రాయచోటి మార్పు వ్యహారంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చాలా బాధపడుతున్నారని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగి మంత్రిమండలి తరవాత కూడా రాంప్రసాద్ రెడ్డిని పిలిచారన్నారు. ఆయన్ను ఓదార్చినట్లు తెలిపారు. రాయచోటిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారని అన్నారు. ఆయనకు మెడికల్ కాలేజీ కావాలా?.. ఇంకేం ఏమన్నా కావాలా అన్న విషయాన్ని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. అలాగే



రాంప్రసాద్ రెడ్డి రాజీనామా లాంటి హెస్టీ డెసిషన్‌లాంటివి తీసుకోరన్నారు. ఆయనకు కూడా తమ ప్రాంత అభివృద్ధి ముఖ్యం అని భావిస్తారని మంత్రి స్పష్టం చేశారు. అన్నమయ్య ఎక్కడ జన్మించినా శ్రీవారి సేవలో ఉన్నారని తెలిపారు. అన్నమయ్యకు ప్రాంతాలు ఉండవని... గతంలో కూడా కృష్ణా జిల్లాలో ఎన్టీఆర్ జన్మిస్తే ఎన్టీఆర్ జిల్లా ఏర్పాటు చేసి పెట్టారని మంత్రి అనగాని గుర్తుచేశారు. పరిపాలనా సౌలభ్యం కోసమే రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి కేంద్రం సహకారంతో ప్రభుత్వంలో చేస్తున్న అనేక కార్యక్రమాలను కేబినెట్ చివరన సీఎం తెలిపారన్నారు. అభివృద్ధి, సంక్షమం కింద రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచామని.. రూ.50 వేల కోట్లు పెన్షన్ల కింద పంపిణీ చేశామని అన్నారు. సూపర్ సిక్స్ చాలా బాగా సక్సెస్ చేయగలిగామని.... ఆర్థిక ఇబ్బందులున్నా దీన్ని అధిగమించగలిగామని తెలిపారు. ప్రతి గ్రామంలో పల్లె పండుగ తెచ్చి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి గూగుల్ విశాఖకు రావడం ఏపీకి గర్వకారణమన్నారు. గంజాయిపై తాము చేసిన యుద్ధం గురించి కూడా సీఎం కేబినెట్‌లో ప్రస్తావించారని తెలిపారు. రాయలసీమలో తిరుపతిని ఇండస్ట్రియల్ హబ్‌గా, నెల్లూరు పోర్టును ఉపయోగించుకొని 2026లో ముందుకు వెళితే స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ముందుకు వెళతామన్నారు. పట్టుదలతో , అంకిత భావంతో బాధ్యతగా పనిచేద్దామని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మరమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామంలో ప్లలె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. విశాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తృతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం' అని మనోహర్ తెలిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గం లో చర్చ జరిగిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రధానంగా విశాఖలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు, పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చేందుకు ఆమోదం లభించింది. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా ఏర్పాటు చేయనున్నారు.బనగానపల్లె, అద్దరోడ్డును డివిజన్లగా ఏర్పాటు చేస్తారు. చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రం మాత్రం మదనప్లలెకు మారుతుంది. అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్పు చేశారు. ప్రకాశం జిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం ఉంటుంది. రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, కడపలోకి సిద్ధవటం, ఒంటిమిట్ట మార్పు చేయగా, ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిరను ఏర్పాటు చేయనున్నారు.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి

- ప్రజల సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయాలి
- పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లాను ముందు వరుసలో నిలబెట్టాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి.. సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సేవలతో పాటు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితరాలకు సంబంధించి మొత్తం 202 అర్జీలను స్వీకరించగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 49, పురపాలక పట్టణాభివృద్ధికి సంబంధించి 40, వైద్యఆరోగ్యానికి సంబంధించి 23, డీఆర్డీఏకు సంబంధించి 15, పోలీసు శాఖకు సంబంధించి 12, విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించి, తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారులకు సరైనవిధంగా తెలియజేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, తాగునీరు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నాంచారరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఏకాదశికి ఘనంగా ఏర్పాట్లు

- తెల్లవారుజాము 1.30 గంటల నుంచి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం
- టీటీడీ సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకునేందుకు తరలివచ్చే భక్తులకు త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా విజయవాడ పున్నమ్మతోటలోని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో స్వామివారి ఉత్తరద్వార దర్శనానికి చేస్తున్న ఏర్పాట్లను సోమవారం ఆలయ సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకునేందుకు నగరం నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారన్నారు. భక్తులకు స్వామివారి దర్శనాన్ని త్వరితగతిన కల్పించాలనే ఉద్దేశంతో అవసరమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని.. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మంగళవారం తెల్లవారుజామున 12.05 నిమిషాలకు ఆలయాన్ని తెరిచి తిరుప్పావై, ధనుర్మాస కైంకర్యాలు, అలంకరణ, నిత్యకైంకర్యం, అర్చనాది కార్యక్రమాలను అర్చకులు ఏకాంతంగా నిర్వహిస్తారన్నారు. అనంతరం 1.30 గంటలకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. ఆలయ ఇన్స్పెక్టర్ సీహెచ్ లలితా రమాదేవి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏ విధంగా అయితే కార్యక్రమాలు జరుగుతాయో అదేవిధంగా ఇక్కడ కూడా ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది సహకారంతో పాటు పోలీసువారి సూచనలు, సలహాల మేరకు క్యూలైన్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు దాతల సహకారంతో ప్రసాద వితరణ చేయుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వయోవృద్ధులు, చంటిపిల్లలు, ప్రముఖులకు ప్రత్యేక ప్రవేశం ఏర్పాటు చేసి స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేశామన్నారు. తెల్లవారుజామున ప్రారంభమైన ఉత్తరద్వార దర్శనం నివేదన సమయం మినహా రోజంతా యథాతథంగా కొనసాగుతుందని.. రాత్రి తొమ్మిది గంటలకు ఏకాంతసేవతో ఆలయ ప్రవేశం నిలిపేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు.. ఆలయ అధికారులు, సిబ్బందికి సహకరించి ప్రశాంత ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామివారి దర్శించుకొని, స్వామి వారి కృపాకటాక్షాలు పొందగలరని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్టుల వద్ద డేగ కన్ను

- సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా
- యూరియా పక్కదారి పడితే సస్పెన్షన్ వేటే
- నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు
- ఎరువుల నియంత్రణ చట్టం (1985) ప్రకారం కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలో యూరియా అక్రమ రవాణా, నిల్వలు, పక్కదారి మళ్లింపులను అరికట్టేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠ నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నామని, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంటుందని, సమన్వయ శాఖలు క్రియాశీలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.జిల్లాలో యూరియా పంపిణీ ప్రణాళిక, పక్కదారి పట్టకుండా తీసుకుంటున్న చర్యలు, రైతులకు నాణ్యమైన సేవలు అందించడంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఆర్డీవోలు, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గత అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 17,707 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని.. వచ్చే మూడు రోజులకు 339 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా.. ప్రస్తుతం 5,236 మెట్రిక్ టన్నుల యూరియా కోఆపరేటివ్ సొసైటీల్లో, మార్క్‌ఫెడ్ గోదాముల్లో, రిటైల్/హోల్‌సేల్ తదితరాల చోట్ల అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, రైతులు ఎరువులను కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా డీలరు నుంచి రసీదు పొందాలని సూచించారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించినా, కృత్రిమ కొరత సృష్టించినా, పక్కదారి పట్టించినా, ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా వారి లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఎరువుల నియంత్రణ చట్టం (1985) ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని.. రైతులకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, నిబంధనలు ఉల్లంఘించినా సస్పెన్షన్ తప్పదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల స్థాయిలో పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని, సమన్వయ శాఖల అధికారుల బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఎరువులు, నానో ఎరువుల వినియోగంపైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భక్తుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

- ముక్కోటి ఏకాదశి సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి
- చిన్న అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా చూడాలి
- సంయుక్త బృందాలు తనిఖీలతో పర్యవేక్షణ చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వారి భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్పష్టం చేశారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మానవ సేవయే మాధవ సేవ అనే విషయాన్ని గుర్తెరిగి భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకు నేలా చూడాలన్నారు. ముఖ్యంగా రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు, ప్రసాదాల పంపిణీ, వైద్య సేవలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకు కూడా తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్‌లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. క్యూలైన్లు, బ్యారికేడింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సమన్వయ శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. చిన్నపాటి తప్పిదం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు పనిచేయాలన్నారు. ఎస్‌వోపీని అనుసరిస్తూ చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉన్నాయో లేదో చూసుకొని ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశించారు. ఆలయ ఈవోలు.. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. భక్తులు కూడా అధికారులకు సహకరించి, క్రమశిక్షణ పాటిస్తూ దర్శనాలు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.సమావేశంలో జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ ఎన్.షణ్ముగం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు, ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రావిళ్ళ లక్ష్మి నాగరాజు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుండి నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై బొకేలు, పూల మొక్కలు అందజేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలువురు నాయకులు కేకు తీసుకువచ్చి కట్ చేయించారు. ఇందులో భాగంగా గ్రీన్ పార్క్ నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా దేవాలయంలో వెలసిన మూలవిరాట్ ను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాద వినియోగం చేశారు. రావిళ్ళ లక్ష్మి జన్మదిన వేడుకల్లో నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నాయి.

# చికిత్స పొందుతూ తల్లి, ప్రమాదంలో శిశువు మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



న్పు తరువాత చికిత్స పొందుతూ తల్లి మృతి చెందితే.. రోడ్డు ప్రమాదంలో నవజాత శిశువు మృతి చెందిన ఘటన అందరిని కలిచివేసింది. వివరాల్లోకెళ్లితే హిందూపురం మండల పరిధిలోని బసవనపల్లికి చెందిన నజ్మాకు బత్తలపల్లికి చెందిన కలీంతో రెండేళ్ల క్రితం వివాహమైంది. నజ్మాకు పురిటి నొప్పులు రావడంతో కాన్పు కోసం ఆదివారం హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. ఆడశిశువు జన్మించింది. ప్రసవం జరిగిన కొద్ది సేపటికి తల్లికి తీవ్ర రక్తస్రావం కావడం, విపరీతంగా బీపీ పెరగడంతో ఆదివారం రాత్రి మెరుగైన చికిత్స నిమిత్తం ఇక్కడి వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. సోమవారం ఉదయం మహాప్రస్తానం వాహనంలో నజ్మా మృతదేహంతో పాటు కుటుంబసభ్యులు స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో పెనుకొండ వద్ద వీరి వాహనం ముందు వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవజాత శిశువు మృతి చెంది. పలువురు గాయపడ్డారు.



# కామ్రేడ్ అప్పలరాజును విడుదల చేయాలని

## రైతు సంఘం జిల్లా నాయకుల డిమాండ్

పెద్ద దోర్నాల ప్రజాభూమి
అనకాపల్లి జిల్లా రైతు సంఘం కార్యదర్శి కామ్రేడ్ అప్పలరాజును బేసరత్తుగా విడుదల చేయాలని,పెట్టిన పిడి యాక్ట్ ను వెంటనే ఉపసంహరించాలని జిల్లా రైతు సంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతి రెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి డిమాండ్. ఉపసంహరించుకోకపోతే రాబోయే కాలంలో ఆందోళన చేయాల్సి వస్తుందని తెలిపారు. రైతాంగ పోరాటాలను తీవ్ర స్థాయికి చేరుతాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో చిన్న గుడిపాడు గ్రామ రైతులు దొడ్డ నరసింహారావు, వడ్లమూడి రమణయ్య, కాకర్ల ప్రభాకర్,వల్లపునేని మల్లేశ్వరరావు కేసనపల్లి ఎర్రయ్య, వల్లపనేని వెంకటకోటయ్య నాగం రవణబాబు గుమ్మ. వెంకటనారాయణ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం విశిష్టమైన పవిత్ర మాసం



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కలియుగ దైవం శ్రీ శ్రీనివాసుని లీలలు అమోఘం అని ఆయన సేవలో భక్తి పునీతులైతరించాలని అందుకు పవిత్ర ధనుర్మాసం దోహదపడుతుందని పోరుమామిళ్ల హైందవ సమ్మేళనం కార్యక్రమమునకు హైదరాబాదు నుండి విచ్చేసినటువంటి జాతీయ సాహిత్య పరిషత్తు అధ్యక్షులు సూర్యనారాయణ మూర్తి అన్నారు స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గా వాణి మహిళా సేవా సమితి సభ్యులచే పవిత్ర ధనుర్మాసమంతా నిర్వహించబడుతున్న తిరుప్పావై పాశుర పారాయణం కార్యక్రమములోఆయన మాట్లాడుతూ శ్రీహరికి ధనుర్మాసం ప్రీతికరమని మహిళా భక్తులంతా నిష్టతో భక్తి ప్రపక్తులతో కొలవాలని తరించాలని గోదాదేవి లాగా పునీతులు కావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు తుపాకుల శ్రీనివాసులు కవి రచయిత బొల్లు రామ్మోహన్ ఆలయ ప్రధాన అర్చకులు కిషోర్ శర్మ మహిళామూర్తులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



జిల్లా ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు, రాబోవు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎంపీ అవినాష్ రెడ్డి సోమవారం తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పురస్క రించుకొని దేవాలయాలలో ఉత్తరద్వారా దర్శనం చేసుకోవడం ఎంతో పుణ్యం అన్నారు. అలాగే రాబోవు నూతన సంవత్సరం 2026 లో ప్రతి ఒక్క రికి శుభాలు జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరంలో అయినా కూటమి ప్రభుత్వా నికి నాయకులకు కనువిప్పు కలిగి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబుకు ఘన సన్మానం

## జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి,వేంపల్లె



అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు ను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ ఘనంగా సన్మానిం చారు. రాయచోటి టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ సుగవాసి ప్రసాద్ బాబు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కాపు సామాజిక వర్గానికి, ఇతరత్రా వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేయాలని దాసరి రవిశంకర్, ప్రసాద్ బాబుని కోరారు. అలాగే ఏపి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అభిప్రా యపడ్డారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పుట్లూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సురేంద్రబాబు

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం నూతన ఎస్ఐగా సురేంద్రబాబు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న హేమాద్రి బదిలీపై తిరుపతి జిల్లాకు వెళ్ళగా కొన్ని నెలలుగా ఖాళీ ఏర్పడింది. నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న సురేంద్రబాబు నేడు బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 30, డిసెంబర్ 2025


## పట్టణ తూర్పు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు సోమవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇరువురు పలు విషయాల మీద చర్చించారు. అనంతరం ఏలూరు పట్టణ తూర్పు కాపు సంక్షేమ సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముందుగా క్రిస్మస్,నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు పట్టణ తూర్పు కాపు సంఘం అధ్యక్షులు బౌరోతు బాలాజీ, ప్రధాన కార్యదర్శి సాసుపల్లి యుగంధర్ ప్రసాద్,కోశాధికారి యాగాటి లక్ష్మి నారాయణ, పరిరక్షణ కమిటీ చైర్మన్ అల్తీ సాయి ప్రసాద్,వైస్ చైర్మన్ మజ్జి కాంతారావు, సంఘ గౌరవ అధ్యక్షులు లంక రామ్మోహన్ రావు,పట్టణ యువత అధ్యక్షులు సరిది రాజేష్ పాల్గొన్నారు.

### జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే బడేటికీ, శుభాకాంక్షలు తెలియజేసిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఏలూరు జిల్లా నూతన అధ్యక్షులుగా నియమింపబడిన బడేటి రాధాకృష్ణ(చంటి) ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు, అతి త్వరలోనే, ప్రమాణ స్వీకారం మహోత్సవం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి చింతలపూడి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## నంబి నారాయణడుగా లక్ష్మి నారాయణ స్వామి



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవముల లో భాగంగా పదనాల్గవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని నంబి నారాయణడుగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. రంగనాథ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేషు కుమార్ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు మామిడి బాబు, నున్న కోటి, మాజెటి రాంబాబు, మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

# తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బడేటి చంటి బాధ్యతలు

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లో నూటికి నూరుశాతం విజయ ఢంకా మ్రోగించి రాష్ట్ర ముఖ్యమంత్రి,పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు కానుకగా అందిస్తామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు.జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పార్టీ ప్రకటించిన తర్వాత మంచిరోజు కావడంతో సోమవారం బడేటి చంటి ఏలూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు.అనంతరం పార్టీ కార్యాలయంలోని పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత పార్టీ కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగానే సర్వమత ప్రార్థనలు నిర్వహించిన మతపెద్దలు జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటిని ఆశీర్వదించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలోనూ,పార్టీ శ్రేణుల సమావేశంలోనూ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి



చంటి మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన గురుతర బాధ్యతకు శక్తివంచన లేకుండా పూర్తిస్థాయి న్యాయం చేసేందుకు కృషిచేస్తానన్నారు. జిల్లాలోని అందరు ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతూ పార్టీని ప్రగతిపథంలో నడపడంతో పాటూ జిల్లాలో పార్టీని ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దు తానని ధీమా వ్యక్తం చేశారు.మరీముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో అన్నిచోట్లా అభ్యర్థులను ఎంపిక చేసి నూరుశాతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు.

పార్టీలోని ప్రతీ కార్యకర్తా పార్టీ కష్టకాలంలో అండగా ఉండి అధికా రంలోకి రావడానికి ఎంతో కృషిచేశారని, అటువంటి వారికి తగిన గుర్తింపు ఇచ్చేందుకు తన పరిధిలో తాను శాయశక్తులా కృషిచేస్తా నని బడేటి చంటి హామీ ఇచ్చారు.ఇటీవల వైసిపి నాయకులు, కార్యకర్తలు రఫా రఫా అం టూ ప్రజల్లో భయాందోళనలు రేకేత్తించేందు కు ప్రయత్నిస్తున్నారని అటువంటి వారి ఆట కట్టించేందుకు కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.మొన్నటి ఎన్నికల్లో ప్రజల ఛీత్కారాన్ని ఎదుర్కొన్నా వైసిపి నాయకులకు జ్ఞానోదయం కలగలేదని, భవిష్యత్తులో మరింత దారుణమైన ఫలితాలను చవిచూడాల్సిన పరిస్థితులు వైసిపికి ఎదురవుతాయని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో వైసిపి ప్రభుత్వ హయాంలో కల్తీసారా కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, అయితే ప్రస్తుతం సిట్ నివేదిక ఆధారంగా అవి కల్తీ సారా మరణాలేనని స్పష్టమైందని, ఈ నివేదిక జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని బడేటి చంటి అన్నారు.ఇకపై జిల్లా పార్టీ కార్యాలయంలో అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు వారానికి నాలు గయదు రోజులు కార్యాలయానికి వస్తానని దీనిపై అందరితో మాట్లాడి సమయాలను నిర్దేశించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలోఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్,జిల్లా పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రెడిట్ కార్డ్ ఇదే.

## దీంతో విమానం కూడా కొనవచ్చు, లిమిట్ లేదు.

**ప్రజా భూమి ప్రతినిధి -ఏలూరు జిల్లా**

నేటి వేగవంతమైన జీవనశైలిలో చాలా మంది రోజువారీ లావాదేవీల కోసం క్రెడిట్ కార్డులను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. షాపింగ్ చేసిన వెంటనే డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా, తరువాత బిల్ రూపంలో చెల్లించే సౌకర్యం ఉండటమే క్రెడిట్ కార్డుల ప్రధాన ఆకర్షణ.డెబిట్ కార్డు ద్వారా ఖర్చు చేస్తే నేరుగా మీ బ్యాంక్ ఖాతాలోని డబ్బు తగ్గుతుంది, కానీ క్రెడిట్ కార్డు విషయంలో మీరు బ్యాంకు ఇచ్చే క్రెడిట్‌ను ముందుగా ఉపయోగించి, నిర్ణీత గడువులో తిరిగి చెల్లించవచ్చు. అయితే సాధారణంగా ప్రతి క్రెడిట్ కార్డుకు ఒక ఖర్చు పరిమితి ఉంటుంది, అది మీ ఆదాయం, ఖాతా స్థితి మరియు క్రెడిట్ చరిత్రను బట్టి బ్యాంకులు నిర్ణయిస్తాయి.కానీ ఈ సాధారణ నియమాలకు పూర్తిగా భిన్నంగా, ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన క్రెడిట్ కార్డు ఉంది. దానికి ఎలాంటి ఖర్చు పరిమితి ఉండదు. అదే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రెడిట్ కార్డుగా పేరొందిన అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచూరియన్ కార్డ్, సాధారణంగా 'అమెక్స్ బ్లాక్ కార్డ్' అని పిలుస్తారు. క్రెడిట్ కార్డ్ ప్రపంచంలో ఇది నిజంగా రాజుగా పరిగణించబడుతుంది. ఈ కార్డు కలిగి ఉండటం సంపద, ప్రతిష్ఠ మరియు ఆర్థిక స్థిరత్వానికి ప్రతీకగా భావిస్తారు.

ఈ కార్డు యొక్క అతిపెద్ద ప్రత్యేకత ఏమిటంటే, దీనికి ముందుగా నిర్ణయించిన ఖర్చు పరిమితి ఉండదు. సాధారణ కార్డుల్లా "లిమిట్" అనే భావనే ఇందులో ఉండదు. మీరు ఈ కార్డుతో ఖరీదైన లగ్జరీ కార్లు కొనుగోలు చేయవచ్చు, విలువైన ఆభరణాలు లేదా వజ్రాలు తీసుకోవచ్చు, అంతేకాదు అవసరమైతే ప్రైవేట్ జెట్‌ల వరకు కూడా కొనుగోలు చేసే సామర్థ్యం ఈ కార్డు ఇస్తుంది. అంతేకాదు, ఈ కార్డు టైటానియం మెటల్‌తో తయారు చేయబడటం వల్ల, ఇది సాధారణ ప్లాస్టిక్ కార్డుల కంటే బరువుగా, ప్రీమియం రూపంలో ఉంటుంది.

అయితే ఈ అపరిమిత శక్తిని ఇచ్చే కార్డును పొందడం మాత్రం చాలా కష్టం. ఇది సాధారణంగా బ్యాంకులో దరఖాస్తు చేసి పొందే కార్డు కాదు. అమెక్స్ బ్లాక్ కార్డ్ పూర్తిగా ఆహ్వానం ద్వారా మాత్రమే లభిస్తుంది. ఎవరు ఈ కార్డుకు అర్హులు అనే విషయాన్ని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సంస్థ స్వయంగా నిర్ణయిస్తుంది. సెంచూరియన్ కార్డు 1999లో అధికారికంగా ప్రారంభించబడినప్పటికీ, దీని గురించిన కథలు మరియు పుకార్లు 1980ల నుంచే వినిపిస్తున్నాయి. ఒకప్పుడు ఇది కేవలం ఒక పురాణంగా మాత్రమే భావించబడింది. బ్రూనై సుల్తాన్ లేదా అమెక్స్ సీఈఓ లాంటి




కొద్దిమంది అతి సంపన్నుల వద్ద మాత్రమే ఈ కార్డు ఉందని చెప్పేవారు.

నేటికీ ఈ కార్డు ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన మరియు అరుదైన క్రెడిట్ కార్డులలో ఒకటిగా కొనసాగుతోంది. అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఈ కార్డు వినియోగదారుల సంఖ్య లక్షకు కూడా తక్కువగా ఉంటుంది. అమెరికాలో మాత్రమే దాదాపు 20,000 మంది ఈ కార్డును ఉపయోగిస్తున్నారని అంచనా. అంటే ఇది ఎంత అరుదైనదో అర్థం చేసుకోవచ్చు.భారతదేశంలో అయితే ఈ కార్డు యజమానుల సంఖ్య మరింత తక్కువగా ఉంది. నివేదికల ప్రకారం, దేశవ్యాప్తంగా దాదాపు 100 మంది మాత్రమే అమెక్స్ బ్లాక్ కార్డును ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్డును పొందేందుకు ఎలాంటి సాధారణ అప్లికేషన్ ప్రక్రియ ఉండదు. అయితే అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వద్ద మీ ఖర్చుల చరిత్ర బలంగా ఉండాలి. సాధారణంగా, అమెక్స్ ప్లాటినం కార్డు ద్వారా సంవత్సరానికి కనీసం 3.5 లక్షల నుంచి 5 లక్షల డాలర్ల వరకు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు) ఖర్చు చేసి, ఆ మొత్తాన్ని సకాలంలో చెల్లించాలి. దీనితో పాటు, మీ క్రెడిట్ స్కోరు అత్యుత్తమంగా ఉండాలి, మీ నికర ఆస్తి విలువ చాలా ఎక్కువగా ఉండాలి మరియు అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌తో మీకు దీర్ఘకాలిక సంబంధం ఉండాలి. కొన్నిసార్లు అమెక్స్ వెబ్‌సైట్‌లో 'రిక్వెస్ట్ ఇన్విటేషన్' ఫారమ్‌ను పూరించే అవకాశం ఉన్నప్పటికీ, తుది నిర్ణయం మాత్రం పూర్తిగా అమెక్స్ చేతుల్లోనే ఉంటుంది. ఈ కార్డు యొక్క అసలైన బలం "ముందస్తుగా సెట్ చేయబడిన క్రెడిట్ పరిమితి లేదు" అనే అంశమే. అంటే మీ చెల్లింపు చరిత్ర బాగున్నంత వరకు, మీరు మీ అవసరాలకు అనుగుణంగా ఎంత ఖర్చు చేసినా అమెక్స్ అనుమతిస్తుంది. అయితే మీ ఖర్చుల విధానం, ఆదాయం మరియు ఆర్థిక ప్రవర్తన ఆధారంగా, అమెక్స్ ప్రతి నెలా అంతర్గతంగా ఒక డైనమిక్ లిమిట్‌ను నిర్ణయిస్తుంది. అందుకే ప్రపంచంలోని అతి ధనవంతులు ఈ కార్డుతో ప్రైవేట్ జెట్‌లు, లగ్జరీ కార్లు, ఖరీదైన ఆభరణాలు మరియు విలాసవంతమైన ఇళ్లను కూడా కొనుగోలు చేసిన ఉదాహరణలు ఉన్నాయి. ఈ కారణంగానే అమెక్స్ బ్లాక్ కార్డు క్రెడిట్ కార్డుల ప్రపంచంలో ఒక లెజెండ్‌గా నిలిచింది.

# నిరుపేదలకు అపన్న హస్తం అందిస్తూ నిస్వార్థంగా సేవలు అందిస్తున్నాం

## నిస్వార్థ ఫౌండేషన్ అధినేత ప్రశాంత్

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

నగరంలోని నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తూ నిస్వార్థంగా సేవలు అందిస్తున్నామని నిస్వార్థ ఫౌండేషన్ అధినేత ప్రశాంత్ తెలిపారు. ఫౌండేషన్ ఏర్పడి ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెట్టే సందర్భంగా లేడీస్ క్లబ్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిస్వార్థ ఫౌండేషన్ ద్వారా విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులను సత్కరించి మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు సభికులందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ అధినేత ప్రశాంత్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఉన్న దివ్యాంగులు , ప్రమాదంలో గాయపడిన బాధితులకు అదే విధంగా వివిధ రకాలుగా అనారోగ్యానికి గురైన నిరుపేదలందరికీ తమ వంతుగా సేవలందిస్తున్నామని తెలిపారు.ఎనిమిదో సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా లక్ష మొక్కలు నాటే ప్రణాళిక లో భాగంగా బృందావనం అనే కార్యక్రమం కూడా చేపట్టినట్లు తెలిపారు.తనతోపాటు నిస్వార్థంగా



రే అనకా పగలనకా కష్టపడి పనిచేస్తున్న తన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతీ భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలి

- **ఎలాంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి.**
- **రద్దీ, తోపులాటలు లేకుండా క్యూ లైన్ల నిర్వహణ ఉండాలి.**
- **ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి దర్శన ఏర్పాట్లను ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ముక్కోటి ఏకాదశి రోజున ప్రతీ ఒక్క భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు దర్శన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేవాలయ అతిథి గృహంలో అధికారులతో దర్శన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున శ్రీవారిని 35 వేల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున, భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూ లైన్లలో భక్తులు రద్దీ కారణంగా ఎలాంటి తోపులాటలు లేకుండా జరగకుండా చూడాలని, గర్భిణీలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఏ భక్తుడుకైన అనారోగ్యం కారణంగా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణమే తీసుకోవలసిన చర్యలపై విధులలో ఉన్న సిబ్బందికి అవగాహన కలిగించాలని, అంబులెన్స్, వైద్య సిబ్బంది ఉన్న ప్రదేశం గురించి విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి తెలిసేలా చూడాలన్నారు. క్యూ లైన్ లను సక్రమ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉచిత దర్శనం, 100, 200, 500 రూపాయల దర్శనాలకు



ప్రత్యేక కౌంటర్లు, క్యూ లైన్లు ఏర్పాటుచేసి, క్యూ లైన్లలో రద్దీ లేకుండా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, భక్తుల సంఖ్యకు తగిన విధంగా త్రాగునీరు, టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులు దర్శనానికి వెళ్లే మార్గం, తిరిగి బయటకు వచ్చే మార్గాలు, కంపార్టుమెంట్లు, క్యూ లైన్ల వెంబడి తోపులాటలు జరగకుండా సిసి కెమెరాలతో పర్యవేక్షించాలని, ఎక్కడైనా తోపులాట జరిగితే వెంటనే భద్రతా సిబ్బంది పరిస్థితిని నియంత్రించి, సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసాదం తయారీ ప్రదేశంలో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి శ్రీవారిని దర్శించుకునే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భద్రతను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల ద్వారా అన్ని ప్రదేశాలలో పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటలను జరిగే అవకాశం ఉందన్న అనుమానం వచ్చిన వెంటనే భద్రతా సిబ్బంది తక్షణమే స్పందించి అందుకు నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సంఖ్యకు తగిన విధంగా ప్రసాదాలు తయారీ ఉండాలని, అంతేకాక ప్రసాదం, సెల్ ఫోన్, లగేజి కౌంటర్లు పెంచాలన్నారు. భక్తులను ముందుగా కంపార్ట్మెంట్ లలో ఉంచాలని, క్యూ లైన్లలో రద్దీ లేకుండా కంపార్ట్మెంట్ల నుండి భక్తులను దర్శనానికి అనుమతించాలన్న. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకుండా గత సంవత్సరం కన్నా మెరుగ్గా ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రీవారిని దర్శించుకునేందుకు ఆధ్యాత్మిక భావనతో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం 35 వేల మంది భక్తులు విచ్చేశారని, ప్రస్తుత ముక్కోటి ఏకాదశికి అంతకు మించి అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పరిశీలించవలసిందిగా కోరిన వెంటనే వచ్చి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేసారు.జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ జయ శర్మ, దేవాలయ బోర్డు చైర్మన్ ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్.వి. ఎన్ . ఎన్ . నివృతరావు ఈఓ ఎన్ .వి.ఎస్. ఎన్ . మూర్తి, ఈఈ డి . వి. భాస్కర్, తహసీల్దార్ జె.వి. సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్, ప్రభృతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్యూ లైన్లు, కంపార్ట్మెంట్ లు, ఆలయం నుండి బయటకు వచ్చే మార్గాలు, పార్కింగ్, ఆలయంలో ఉత్తరద్వార దర్శనం వద్ద ఏర్పాట్లు లను ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిగి కలెక్టర్ పరిశీలించారు.

## గ్రామపంచాయతీకి నిధులు వచ్చాయి



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**
చినమట్టపల్లి పంచాయితీకి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ఆనిధులు పంచాయితీకి వచ్చాయని, పంచాయతీ సర్పంచ్ పిట్టా రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయితీకి నిధులు వచ్చిన సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ గ్రామ పంచాయతీ అభివృద్ధికి, నీటి సమస్యలు, రోడ్లు బాగు లేక కలవాట్లు, బ్లీచింగ్, శానిటేషన్, వీధిలైట్లుకు, బోరింగ్, ప్లాట్ ఫామ్‌కి అన్ని గ్రామ సమస్యల గురించి ప్రజల అవసరం నిమిత్తం వార్డు సభ్యులు ముఖ్యమైన సమస్యలు రోడ్డు బాగోలేక చాలా ఇబ్బంది పడుతున్నారు, ఖర్చు పెట్టుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని గ్రామపంచాయతీ అభివృద్ధి అవకాశం ఇవ్వవలసినదిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అటల్ స్మృతి సమ్మేళన్ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**
అటల్ స్మృతి సమ్మేళన్ కార్యక్రమం నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర అధ్యక్షులు ,జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ముగ్గురు వక్తలు, అటల్ బిహారీ వాజ్పేయి వ్యక్తిత్వం మరియు సైద్ధాంతిక ప్రయాణం, దేశ నిర్మాణంలో వారి మోడల్, అటల్ జి యొక్క సుపరిపాలన,మోడీజీ యొక్క వికసిక్ భారత్ సంకల్పం, అనే అంశాలపై ప్రసంగించారు. మొదటి వ్యక్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో కవి, పాత్రికేయుడు, రచయిత, సంఘ్ ప్రచారక్ మరియు ప్రభావవంతమైన వక్తగా జాతీయవాద భావజాలానికి ప్రజాస్వామ్య వేదికను అందించిన పోరాటమయ రాజకీయ జీవితం కలిగిన వ్యక్తి వాజ్పేయి అని అన్నారు. జాతీయవాదం, ప్రజాస్వామ్యం మరియు మానవతా వాదాలను సమదృష్టితో, సమన్వయంతో చూసే సైద్ధాంతిక దార్శనికత వారికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. కూటమి రాజకీయాల కాలంలో కూడా స్థిరత్వం, పారదర్శకత, బాధ్యతతో కూడిన సుపరిపాలనకు విజయవంతమైన మోడల్అని మరొక వక్త కర్రి చిట్టిబాబు అన్నారు. భారతీయ భాషల అభివృద్ధికి ప్రోత్సాహకుడు, ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగం ద్వారా భారత సాంస్కృతిక ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి అని మరొక వక్త అవసరాల వెంకట మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ కొప్పిచెట్టి చంద్రరావు, దునే శ్రీనివాస్, పుణ్యమంతుల శివాజీ, ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, మహిళా నాయకురాలు తరాటం అమ్మాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గాణాల కళ్యాణ్, సూర్య, పోతుల వీరబాబు, అవసరాల నారాయణమూర్తి సలాది సతీష్ నాయుడు కార్యకర్తలుకార్యకర్తలు పాల్గొన్నారు.

## టైక్వాండో విజేతలకు అభినందనలు.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**
రామచంద్రపురం బాష్యం పాఠశాల విద్యార్థులు ఇటీవల విజయవాడలో మేరీ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో జరిగిన 40 వ జాతీయ టైక్వాండో పోటీల్లో అంతర 11 సంవత్సరాలుగా విభాగంలో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.కొండేపూడి హర్షిత, బిరుదా సాయి రత్న అభిసారికలు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు . అలాగే విద్యార్థులు ఆత్మ రక్షణ లో భాగంగా మరిన్ని విద్యలు నేర్చుకోవాలని, రాబోయే కాలంలో మరింతగా రాణించాలని ప్రిన్సిపల్ పి. భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చాంప్స్ ప్రిన్సిపల్ జి. శాంతి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల జోనల్ ప్రిన్సిపాల్ వల్లూరి గోవిందరాజు అభినందించారు.

## అర్హులైన నిర్వాసితులకు అన్యాయం జరిగింది.. అర్హులకు న్యాయం చేయండి

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**



మండలంలోనీ వడ్డీగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పోలవరం నిర్వాసితుల జాబితాను ఇటీ వల ఐటిడిఏ అధికారులు విడుదల చేశారు, కానీ అర్హులైన నిర్వాసితులకు అన్యాయం జరిగిం దనీ, అర్హులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు. సత్యనారాయణ కోరారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అన్ని ఆధారాలు ఉండి తాత ముత్తాతల కాలం నుండి ఇక్కడే జీవిస్తున్న అసలైన నిర్వాసితులకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అన్ని ఆధారాలున్నా నిర్వాసితులను గుర్తించి వారికి తగు న్యాయం చేయాలని, అలాగే 18 సంవత్సరాలు నిండి ఉన్న యువతీ యువకులకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేయాలని, కటాఫ్ డేట్ తర్వాత 18 సంవత్సరాల నిండిన వారు చాలామంది యువత యువకులు ఉన్నారని, గ్రామాలు ఖాళీ చేసే నాటికి వారందరికీ కూడా పోలవరం ప్యాకేజీ ఇచ్చి వారిని ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు. సత్యనారాయణ ఈ సందర్భంగా కోరారు. అలాగే రీవాల్యుయేషన్ చేసిన ఇళ్లకు పరిహారం చెల్లించాలని కట్ ఆఫ్ డేట్ తర్వాత పెళ్లిళ్లు అయినా యువతీ యువకులకు ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. కొంతమంది నిర్వాసితులకు సెస్ డేటా ఫ్యామిలీ మ్యాపింగ్ అని షాకులు చూపి వారినీ అనార్హులుగా గుర్తించి వారిని అర్హుల లిస్టు నుండి తొలగించారని, వారిని గుర్తించి అర్హుల జాబితాలో పెట్టి పోలవరం నిర్వాసితులకు ఇచ్చే నష్టపరిహారాన్ని వీరి కూడా అందించాలని కోరారు.

## ప్రతి అర్జీని సకాలంలో నిబద్ధతతో పారదర్శకంగా పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి



**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి-అమలాపురం**
అర్జీదారుల సంతృప్తే సేవల్లో నాణ్యతకు గీటురాయని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ప్రతి ఆర్టీని సకాలంలో నిబద్ధతతో పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం జాయింట్ కలెక్టర్ నిషాంతి, డిఆర్ఓ కొత్త మాధవి, డ్వామా పథక సంచాల కులు ఎస్ మధు సూదన్ సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, డి ఆర్ డి ఏ, పి డి జయ చంద్ర గాంధీలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇళ్లు, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఉపాధి కల్పన, రెవెన్యూ, సేవలకు సంబంధించి మొత్తం 280 ఆర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి , ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే సంకల్పాన్ని సాధించే దిశగా ఎంఎస్ ఎంఈల ఉద్యమ్ రిజిస్ట్రేషన్పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కొత్త పారి శ్రామిక యూనిట్లతో పాటు ఉన్న యూనిట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలను సత్వరమే గడువు లోపల పరిష్కరించాలన్నారు. ఒకే అంశంపై అర్జీలు పునరావృతం కాకుండా మెలుకువలు పాటించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరమే నాణ్యతతో శత శాతం పరిష్కరించాలని డిఆర్ఓ కొత్త మాధవి ఆదేశించారు.అందిన దర ఖాస్తులను నాణ్యతతో పాటు నిర్దేశించిన సమయంలోపు పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి సమస్యల పరి ష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను పరిశీలించి పరి ష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని సూచించారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు, వ్యక్తిగతంగా పరిశీలించి ఎండా ర్స్మెంట్ ఇవ్వాలన్నారు.జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా, ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లాస్థాయి అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా వినిపించుకునే అవకాశం కల్పించబడిందన్నారు. ప్రతి ఫిర్యాదును గమనించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలకు న్యాయం చేకూరేలా, సమస్యలు కాల పరిమితిలో పరిష్కారమయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజా పరిపాలనలో పారదర్శకత, బాధ్యత మరియు ప్రజల పట్ల స్పందన పెంపొందించడమే ఈ వేదిక యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ వేదిక ను జిల్లా యంత్రాంగం పటిష్టంగా నిర్వహించడం ద్వారా అర్జీదా రులలో విశ్వసనీయత పెరిగి ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులతోపాటుగా పలు శాఖల అధికారులు వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, భరత్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత
### -జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి-అమలాపురం**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పాల్గొని బాధితుల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి స్వయంగా వివరించారు.కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ తక్షణమే స్పందించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఆయా సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం వహించే వారిపై మరియు బాధితులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా, పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం న్యాయవాది బాధ జాన్ బాబు ఆకస్మిక మృతి
### ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ సంతాపం.




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**
ఏలేశ్వరం కి చెందిన న్యాయవాది బాధా జాన్ బాబు (45) మృతికి ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ సోమవారం సంతాపం తెలిపారు. ఏలేశ్వరం లో నివాసం ఉంటూన్నా న్యాయవాది బాధ జానుబాబు సోమవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా శ్వాసకోసవ్యాధితో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్తో పాటు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు జాన్ బాబు ఇంటికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాన్ బాబు ప్రతిభ గల న్యాయవాదే కాక మృదుస్వభావి అని కొనియాడారు. ఆయన వెంట ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొల్లా వీర్రాజు అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు పూర్వపు అధ్యక్షులు చలంకూరి రామకృష్ణ బొగతా శివ న్యాయవాదులు పిల్లి బలరాముడు కాళీ ప్రసాదరావు బొంగుళూరి మధుబాబు పలివెల నాగేంద్ర పలువురు న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ గ్రామ మండల నియోజకవర్గస్థాయిలో అభివృద్ధికి కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు అవార్డుల ప్రధానం చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**
తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆధ్వర్యంలో సుపరిపాలన – ఉత్తమ కార్యకర్తలు అవార్డులు ప్రకటించారు. ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తలకు మెమెంటోలు అందజేశారు. ప్రజాసేవే లక్ష్యంగా పారదర్శక పాలనతో అభివృద్ధి సంక్షేమాన్ని సమన్వయపరుస్తూ ముందుకు సాగుతున్న టీడీపీకి కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని ఎమ్మెల్యే సత్య ప్రభ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలను గౌరవించేందుకే ఈ అవార్డులు అందజేస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించడంలో చురుకుగా పనిచేసిన కార్యకర్తల సేవలను గుర్తించి అవార్డులు ప్రదానం చేశామని తెలిపారు. ఇవి పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు ప్రోత్సాహకంగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభినందనలు తెలిపారు .

## ఉత్తీర్ణత శాతం పెంపుకై విద్యార్థులకు పలు సూచనలు.
### -కుయ్యేరు హైస్కూల్ సందర్శించిన ఎంపిడివో రాంబాబు.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**
పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపు కోసం కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండలం కుయ్యేరు హైస్కూల్లో ప్రభుత్వ స్కూల్స్ నందు పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమల్లో భాగంగా కాజులూరు మండలానికి ఎస్ ఎస్ సి ఎడాప్షన్ అధికారిగా వ్యవహరిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జె. రాంబాబు , మండల విద్యాధికారి – డేవిడ్‌తో కలిసి కుయ్యేరులో గల జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ నందు పర్యవేక్షించారు ఈ సందర్భంగా 75 మంది విద్యార్థులు గల క్లాసు నందు టైం టేబుల్ ప్రకారం విద్యార్థుల హాజరు, రిజిస్టర్ ల నిర్వహణ ,స్పెషల్ క్లాస్ లు నిర్వహిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేస్తూ 10 వ తరగతి విద్యార్థులకు సూచనలు, సలహాలు సూచనలు ఇచ్చారు.అదేవిదంగా విద్యార్థుల ఉత్తీరత శాతం పెంపు, మెరుగైన మార్కులు సాధించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని స్కూల్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆదేశించారు.

## నిబంధనలు పాటిస్తేనే ప్రయాణం సురక్షితం
### వేగం వద్దు ప్రాణం ముద్దు
### ప్రమాదానికి గురి కావద్దు...ప్రాణాలు కోల్పోవద్దు...

**ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక**



వాహన దారులు నిబంధనలు పాటిస్తేనే ప్రయాణం సురక్షితమని, ప్రయాణం కంటే ప్రాణాలే ముఖ్యమని చింతూరు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ బండారు చలపతిరావు అన్నారు. విలీన మండలాల పర్యటనలో భాగంగా ఎటపాక మండలం తోటపల్లి, నెల్లిపాక ప్రధాన, జాతీయ రహదారిపై వాహన దారులకు సోమవారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వాహన తనిఖీలు చేపట్టారు. అన్ని వాహనాలకి టాక్స్ లు, ఫిట్నెస్ , ఇన్సూరెన్సులు, లైసెన్సు లతో పాటు అన్నీ వ్యాలిడిటీలు ఉండాలనీ, రోడ్ యాక్సిడెంట్లు అవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్ సేఫ్టీ సూచనలు పాటించాలని చూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు సహకరించాలని, పరిమితికి మించి లోడ్, ప్రయాణికులను తరలించడం ప్రాణానికే ప్రమాదమని గుర్తుచేశారు. కార్యక్రమంలో చింతూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బండారు చలపతి రావు , డ్రైవర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా



**ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం**
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం వన్నె చింతలపూడి రైతులు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు
వన్నెచింతలపూడి నుండి సవరప్పాలెం వెళ్ళే మెయిన్ రోడ్డుకు రాజారావు తూము నుండి నాగావారి ఇంటి వద్దకు గల సుమారు 50 నుండి 150 ఎకరాలు వరి సాగు జరుగుచున్నది.రాజారావు తూము నుండి నాగావారి ఇంటివరకు గల చిన్న పంట కాలువకు యరంశెట్టి వెరబ్బాయి పొలం వద్దనుండి సాపె వెంకన్నపాలం వరకుగల పంట కాలువ గట్టు ఆక్రమణకు గురి అయ్యి ఈ మధ్యలో గల వరి పంట రైతులు వారి యొక్క పండిన పంటలు రోడ్డుకు తీసుకొని పోవుటకు మరియు పంట పొలాలో ఎరువులు, బండ్లు, ట్రాక్టర్లు మొదలగునవి వచ్చుటకు రహదారి ఆక్రమణ వల్ల ఇబ్బంది అవుతుందని అధికారులు తక్షణమే ఈ రహదారికి సర్వే జరిపించి, న్యాయం చేయాలని కోరారు

## డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం వన్నె చింతలపూడి రైతులు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన.....

**ప్రజా భూమి ప్రతినిధి- అమలాపురం**



వన్నెచింతలపూడి నుండి సవరప్పాలెం వెళ్ళే మెయిన్ రోడ్డుకు రాజారావు తూము నుండి నాగావారి ఇంటి వద్దకు గల సుమారు 50 నుండి 150 ఎకరాలు వరి సాగు జరుగుచున్నది. రాజారావు తూము నుండి నాగావారి ఇంటివరకు గల చిన్న పంట కాలువకు యరంశెట్టి వెరబ్బాయి పొలం వద్దనుండి సాపె వెంకన్నపాలం వరకుగల పంట కాలువ గట్టు ఆక్రమణకు గురి అయ్యి ఈ మధ్యలో గల వరి పంట రైతులు వారి యొక్క పండిన పంటలు రోడ్డుకు తీసుకొని పోవుటకు మరియు పంట పొలాలో ఎరువులు, బండ్లు, ట్రాక్టర్లు మొదలగునవి వచ్చుటకు రహదారి ఆక్రమణ వల్ల ఇబ్బంది అవుతుందని అధికారులు తక్షణమే ఈ రహదారికి సర్వే జరిపించి, న్యాయం చేయాలని కోరారు.

# ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీలోకి గుర్తింపు సంఘాలకు స్థానం ఇవ్వాలి

## ప్రెస్ క్లబ్ లో యధావిధి కార్యక్రమాలకు కలెక్టర్ అనుమతి



ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం:

రాష్ట్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాలకు ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీలో స్థానం కల్పించాలని గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాలు సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిశాయి. ప్రెస్ క్లబ్లో నిర్మాణాలను నిలిపి వేసే విధంగా మీరు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని, అదే సందర్భంలో ప్రెస్ క్లబ్లో గతం నుంచి జరుగుతున్న కార్యకలాపాలకు అనుమతినివ్వాలని వారు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ లో జరిగే కార్యకలాపాలకు తాము అడ్డంకి కాదని కలెక్టర్ వారికి స్పష్టం చేశారు. వాటిని యధావిధిగా జరుపుకోవచ్చని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్కు యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలను ప్రెస్ క్లబ్ అడ్ హాక్ కమిటీలోకి తీసుకునే విధంగా ఆదేశాల ఇవ్వాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి సంబంధించి డిసిఒ ను కలవాలని సూచిస్తూ, డిసిఒకు సిఫారసు చేశారు. ఆ తర్వాత డిసిఒను కలిసిన యూనియన్ నాయకులు ప్రెస్ క్లబ్ వ్యవహారాలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదు అంటూ వచ్చిన సమాచారం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాంటి కార్యక్రమాలు ఏవి ప్రెస్ క్లబ్ చరిత్రలో జరగలేదని యూనియన్ నేతలు డీసీఓకు వివరించారు. ప్రెస్ క్లబ్ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు లేవని, రోజు జరిగే వ్యవహారాలు యధావిధిగా జరుపుకోవచ్చని డి సి ఓ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. , జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి, బి మంజునాథ్ ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ( ఏపీ ఎం ఎఫ్) మల్లికార్జున్ రావు స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్ ఆఫ్ ఏపీ.సిని యా ర్ జర్నలిస్ట్ సి. రవికుమార్ వివిధ జర్నలిస్టుల సంఘం నాయకులు కలెక్టర్ కలిసిన వాళ్ళు ఉన్నారు

# బదిలీ అయిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



ప్రజాభూమి, ఎన్ పి కుంట

సుదీర్ఘ కాలం పాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మేకల చెరువు నందు పనిచేస్తూ బదిలీపై సింగనమల మండలానికి వెళ్లిన మహేశ్వర్ రెడ్డిని ఎం ఆర్ సి సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ లు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల పిల్లల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డి అని, ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా స్పందించి సేవలు అందించాడని తెలిపారు. సర్వీస్ మేటర్స్ లో ఎం ఆర్ సి సిబ్బందికి చక్కని సహకారం అందించారని తెలిపారు. ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయుడిని సన్మానించడం ఆనందించదగ్గ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, శంకర్, శివకుమార్ మరియు ఎమ్మార్సీ సిబ్బంది ఈశ్వర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి యోజన పథకం పత్రాలు లబ్దిదారులకు అందజేసిన జనసేన వార్డు ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి

ప్రజాభూమి, ధర్మవరం



ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న పక్కా గృహాల కోసం అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారని ధర్మవరం 36 వ వార్డు జనసేన పార్టీ వార్డ్



ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ధర్మవరం పట్టణంలోని 36 వ వార్డు కొత్తపేట నందు లబ్ధిదారులకు సోమవారం పత్రాలు అందజేశామన్నారు. అనంతరం జియో టాగ్ ద్వారా లబ్దిదారుని ఇంటి స్థలాన్ని పరిశీలించనున్నట్లు చెప్పారు. సొంత గృహం ఉన్న వారు గతంలో ప్రభుత్వం ద్వారా పక్కా గృహం మంజూరైన వారు అనర్హులన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటను నెరవేరుస్తూ, పేద ప్రజల కొరకు అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చిరంజీవి, సచివాలయం సిబ్బంది జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే స్కూల్ కు త్వరలో నూతన బెంచీలు అందజేస్తాం.. కోటిరెడ్డి రాజారెడ్డి

## రైల్వే స్కూల్లో మిడ్ డే మీల్స్ తనిఖీ జనసేన వార్డ్ ఇన్చార్జ్ నికోటిరెడ్డి రాజారెడ్డి



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల శ్రీ పిన్ను చంద్రాయిడప్ప శెట్టి మున్సిపల్ హై స్కూల్ (రైల్వే స్కూల్) విద్యార్థుల కొరకు నూతన బెంచీలును పాఠశాలకు



అందజేస్తామని 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ. రైల్వే స్కూల్ లో విద్యార్థుల కొరకు నా వంతుగా 30 బెంచీలు, 1991,92 పూర్వ విద్యార్థుల సహకారంతో 43 బెంచీలను, నాణ్యత ఎలా ఉందని పరిశీలించామన్నారు. మరో వారం రోజుల్లో మరికొన్ని బెంచీలు వస్తాయని పాఠశాల హెచ్ఎం కు తెలిపారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా మొత్తం బెంచీలన్నీ పాఠశాల హెచ్ఎం కు అందజేస్తామన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల కొరకు మిడ్ డే మీల్స్ 36వ వార్డు జనసేన పార్టీ వార్డ్ ఇంచార్జ్ రాజారెడ్డి పరిశీలించడం జరిగింది. విద్యార్థులను మిడ్ డే మీల్స్ ఎలా ఉందని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిడ్ డే మీల్స్ నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల కొరకు మిడ్ డే మీల్స్ ను నాణ్యతతో వండుతున్న ఏజెంట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

ప్రజాభూమి ,ఎన్ పి కుంట



మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీడీవో పార్థసారథి తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రిహానా తో పాఠశాల విషయాలను అడిగి తెలుసుకున్నారు



అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు పదవ తరగతి ,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఎంతగానో తోడ్పడుతుందని విద్యార్థులకు తెలియజేశారు ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి, పాల్గొన్నారు

# పాడి రైతులకు అధిక పాల ఉత్పత్తి, మేలు జాతి పశు పోషణపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

పాడి రైతులకు అధిక పాల ఉత్పత్తి, మేలు జాతి పశుపోషణపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ::అనంత పాలధార:: అను పేరుతో రూపొందించిన కరపత్రికలు, గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతులకు అధిక పాల ఉత్పత్తి పట్ల, మేలు జాతి పశుపోషణ పైన అవగాహన కల్పించే విధంగా అనంతపురం జిల్లా స్థాయి పాల పోటీలను ఆకుతోటపల్లి గ్రామంలో జనవరి 7, 8 తారీఖుల్లో నిర్వహించనున్నారన్నారు. 9వ తారీఖున బహుమతి ప్రధానం, ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మేలు జాతి దూడలు ప్రదర్శన నిర్వహించనున్నారన్నారు. అధిక పాల దిగుబడి ఉండి పోటీలో పాల్గొనదలచిన పశుపోషకులు తమ సమీప రైతు సేవా కేంద్రంలోకానీ, పశు వైద్య కేంద్రాల్లో కానీ సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.పి.ప్రేమ్ చంద్, ఉప సంచాలకులు డా.వై.రమేష్ రెడ్డి, సహాయ సంచాలకులు డా.ఎ.రత్నకుమార్, డా.వి.రామచంద్ర రెడ్డి, డా.కే.యల్.శ్రీలక్ష్మి, పశు వైద్యాధికారి డా.ఎ. గోల్డ్ స్మన్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి పర్వదినం భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన: జిల్లా ఎస్పీ

## అనంతపురం పాతవూరులోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానాన్ని సందర్శించి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా ఎస్పీ

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశముండటంతో జిల్లా ఎస్పీ పి. జగదీష్ సోమవారం అనంతపురం నగరంలోని పురాతన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా



పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆలయ పరిసరాల్లో పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకల సౌకర్యాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ఎమర్జెన్సీ స్పందన ఏర్పాట్లను సమీక్షించారు. భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి యుతంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆలయ పరిసరాల్లో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, పిక్‌పాకెటింగ్ వంటి నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈ సందర్భంగా కోరారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఒన్ టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు దేవాదాయశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో గాలి నాణ్యత పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న స్టీల్, రసాయన పరిశ్రమలతో పాటు వీర్ గో, తదితర పరిశ్రమలు చిమ్మే విష వాయువులతో పాటు ఆ పరిశ్రమల నుంచి వచ్చే రసాయన వ్యర్థాలను భూమిలో పడేసి గాలితో పాటు భూమి, భూమిని సైతం కలుషితం చేస్తున్నారని పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. అప్పట్లో మాత్రమే అధికారులు పారిశ్రామిక వాడకు వచ్చి పరిశీలన చేసి నమూనాలను సేకరించి, ల్యాబ్ కు పంపుతామని, నివేదికలు వచ్చిన వెంటనే చర్యలు చేపడతామని చెప్పి వెళ్లిపోవడం రివాజుగా మారింది. అధికారులు నమూనా సేకరణ పేరుతో భారీ ఎత్తున ముడుపులు తీసుకుని వెళ్లిపోవడం సర్వసాధారణంగా మారినట్లు ఆరోపణలు వ్యక్తమయ్యాయి. అయితే ఎన్ ఏ యల్ ఎస్ ఏ జాగృతి పథకంలో భాగంగా సోమవారం తూమకుంట గ్రామంతో పాటు పారిశ్రామిక వాడలో కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు గాలి నాణ్యతను పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రామాణిక విధానం ప్రకారం పరికరాన్ని ఎనిమిది గంటల పాటు నడుపుతూ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇదే విషయంపైన ఆ ప్రాంతవాసులు చంద్రమోహన్ మాట్లాడుతూ, పారిశ్రామిక వాడలో ఉన్న స్టీల్, రసాయన పరిశ్రమలు చిమ్మే విష వాయువుతోపాటు ఆ పరిశ్రమలు వ్యర్థాలను సైతం కాలువల ద్వారా బయటకు వదలడం, మరి కొంతమంది పంట పొలాల్లోకి వేస్తున్నారని వాపోయారు. గాలి కాలుష్యం వల్ల తన తల్లి శ్వాసకోస వ్యాధితో మృతి చెందిందన్నారు. తల్లితో పాటు గ్రామంలో కాలుష్యం కారణంగా సుమారు 7 మంది మృతి చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోళ్లాపురం గ్రామంలో ఎంతోమంది శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం న్యాయవాది నవేరా మాట్లాడుతూ, గ్రామంలో అధికారులతో కలిసి గాలి నాణ్యతను పరిశీలన చేసే సమయంలో గాలితో పాటు నీరు సైతం కాలుష్యంగా మారి శ్వాసకోస వ్యాధితో పాటు క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నట్లు ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. పరిశీలన సమయంలో అటవీ శాఖ అనుమతి లేకుండా ఇటీవల చెట్లు నరికి వేసినట్టు, సూక్ష్మ కణాలతో కూడిన నల్ల పొగ దారిలోకి విడుదలవుతున్నట్టు అధికారులు నివేదిస్తున్నారని వివరించారు. ఈ విషయంపై తాము పూర్తిస్థాయిలో న్యాయపోరాటం చేస్తామని ఆమె పేర్కొన్నారు. పరిశీలన ప్రక్రియ పి యల్ వి ఎస్ సురేష్, గణేష్, స్థానికులు చంద్రమోహన్, నరసింహమూర్తి, గంగాధర్, మహమ్మద్ బిలాల్ సమక్షంలో ఇంకా కొనసాగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. నివేదికలు పూర్తిగా వచ్చిన అనంతరం పరిశీలన చేసి న్యాయమూర్తికి వివరిస్తామన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



నిప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధ్యేయమని టిడిపి నాయకుల పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డు శ్రీకంఠపురంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ఆధ్వర్యంలో స్థానికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలే దేవుళ్ళ సమాజమే దేవాలయం అనే నినాదం తో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ఎమ్మెల్యే నేతృత్వంలో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల, టిడిపి నాయకులు నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన ఉచిత మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దుర్గ నవీన్, సీనియర్ నాయకులు ప్రసాద్, యువ నాయకులు దుర్గ నాని, సురేంద్ర బాబు, ఫైరోజ్, మూర్తి, అబ్దుల్ అలీం, చంద్ర, రాజు, శ్రీనివాస్, నాగేంద్ర, షాకీర్, శివ, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సహకారం

## కంప్యూటర్లు, బీరువా వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఐడిబిఐ బ్యాంక్ హిందూపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల హెచ్ఎంకు కంప్యూటర్లు, బీరువాలు, టేబుల్ తదితర పరికరాలను అందించారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ పిఏ బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆయన చేతుల మీదుగా వితరణ వస్తు సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, ఐడిబిఐ బ్యాంకు సామాజిక భద్రతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన కంప్యూటర్లతో పాటు ఇతర వస్తువులను అందించడం అభినందనీయమన్నారు. ఇదే విధంగానే మరి కొంతమంది ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన విద్యాసామాగ్రి, ఇతర వస్తువులను అందించాలన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ, బ్యాంకు అందించిన సహకారం వల్ల విద్యార్థులకు ఆధునిక విద్యా వసతులు కల్పించినట్లయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మి, బ్యాంక్ మేనేజర్ మహేష్, పాఠశాల పూర్వ విద్యార్థులు బాబా ఫక్రుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, రంగనాయకులు, మల్లికార్జున, ప్రసాద్ తదితరులు.

# హత్య కేసును చేదించిన పోలీసులు ని-ఎనిమిది మంది నిందితులు అరెస్ట్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఇటీవల ఓ సెల్ ఫోన్ విషయమై కర్ణాటక ప్రాంత వ్యక్తిని హత్య చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు జరిపి సోమవారం 8 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా మిడిగేసి మండలం చంద్రబావి నగర్ కు చెందిన మహిపాల్ అనే వ్యక్తి గత మూడేళ్లుగా హిందూపురంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్గా



పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతను రోజువారీ పని చేసుకుని హిందూపురం పట్టణంలో ఉన్న సాయి కిరణ్ బెడ్డింగ్ సెంటర్ పడుకునేవాడు. ఈ నెల 23వ తేదీ వాసు కుమార్ అనే వ్యక్తి ఇదే బెడ్డింగ్ సెంటర్ కు వచ్చి నిద్రించాడు. ఉదయం లేవగానే అతను మొబైల్ ఫోన్ కనబడలేదు. దీంతో పక్కనే బెడ్‌లో పడుకున్న వాటర్ ట్యాంకర్ డ్రైవర్ మహిపాల్ పై అనుమానం పెంచుకున్నాడు. వెంటనే వాసు కుమార్ బెడ్డింగ్ సెంటర్ లో ఉన్న సురేష్, దాసరి బాలాజీ, బాలకృష్ణ అనే వారితో పాటు మరో నలుగురు కలిసి మహిపాల్ అనే వ్యక్తిని మొబైల్ ఫోన్ విషయంలో గొడవపడ్డారు. అంతటితో ఆగకుండా 24వ తేదీ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వాసు కుమార్ తో పాటు మరో ఏడు మంది మద్యం సేవిస్తూ మహిపాల్ ను చిత్రహింసలు చేశారు. వారి దెబ్బలు తట్టుకోలేక మహిపాల్ మొబైల్ ఫోను వేరే వ్యక్తికి కుదువ పెట్టానని తెలిపాడు. దీంతో వెంటనే మహిపాల్ ను తీసుకొని వాసు కుమార్ అతనితోపాటు మరి కొంతమంది హిందూపురం పట్టణంలో కుదవ పెట్టిన చోటికి వెళ్లి అడిగారు. అక్కడ ఎలాంటి మొబైల్ ఫోన్ లేదని తెలియడంతో అతనిని అక్కడే మరోసారి కొట్టగా తాను సెల్ ఫోన్ తీసుకోలేదని, తనకు తెలియదని మరలా చెప్పడంతో అక్కడ ఉన్న తిరుమల వైన్స్ షాప్ దగ్గర వాసు కుమార్, స్నేహితులు మద్యం సేవించి మరల బెడ్డింగ్ సెంటర్‌కు వచ్చి మహిపాల్ ని చితకబాదారు. రాడ్ తో మహిపాల్ నుదిటిపై కొట్టడంతో కొద్దిసేపటికి మృతి చెందాడు. ఆ సెంటర్ లో ఉన్న వ్యక్తులు వెంటనే వన్ టౌన్ పోలీసుల కు సమాచారం అందించారు. సీఐ రాజగోపాల్ నాయుడు తో పాటు వారి సిబ్బంది అక్కడికి వెళ్లి మహిపాల్ అనే హత్యకు గల కారణాలను సేకరించారు. హత్య చేసే పరారైన ఎనిమిది మంది నిందితులను గుడ్డం ధోబీఘాటు వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మహిపాల్ ను హత్య చేసిన విధానంపై వన్ టౌన్ పోలీసులు ఉన్నతాధికారుల సూచన మేరకు హిందూపురం పట్టణంలో నిందితులను ఊరేగింపుగా తీసుకువెళ్లి బెడ్డింగ్ సెంటర్ నుంచి ఎక్కడెక్కడికే వెళ్లారని అంశంపై సీన్ రిక్రియేషన్ చేసినట్టు తెలిపారు. నిందితులు ఎనిమిది మందిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సీఐ వివరించారు. ఈ సమావేశంలో సిఐలు అబ్దుల్ కరీం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బుర్రలేని బీటెక్ రవి.. బోగస్ మాటలు మాట్లాడేది మానుకో

- ఒకరి సలహాలతో పనిచేసే వాడివి నువ్వు... సొంత నిర్ణయంతోపని చేసే వారము మేము
- 18 నెలల్లో మీరు చేసిన అభివృద్ధి శూన్యంనినినిపెండింగ్ పనులు పూర్తి చేయమని అధికారులను కోరాము తప్పేమిటి?
- మాట్లాడేటప్పుడు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



బుర్ర లేని బీటెక్ రవి బోగస్ మాటలు మాట్లాడేది మానుకోవాలని, నీ పేరు ముందు బీటెక్ అనేది ఎంత బోగస్ షో నో మాట్లాడే మాటలు కూడా అంతే బోగస్ అన్నారు. కేవలం మా నాయకులు వైయస్ మనోహర్ రెడ్డి, చైర్ పర్సన్ వరప్రసాద్, కౌన్సిలర్లు ఆర్డీవోను రేషన్ సక్రమంగా ప్రజలకు అందడం లేదని సక్రమంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డిఓ ను కలవడంలో తప్పేముందన్నారు. రెండవసారి జగనన్న లేఔట్ లో పేద ప్రజలకు ఇచ్చిన దాదాపు 80 పైచిలుకు ఇంటి నిర్మాణాలు నిలిచిపోయాయని వాటిని త్వరతగతిన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డిఓ ను కోరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జగన్మో హన్ రెడ్డి 480 కోట్లతో పులివెందుల వాసులకు నీళ్లు ఇవ్వాలని వాటర్ గ్రిడ్ పథకం మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలోనే 60 నుంచి 70 శాతం పనులు పూర్తయ్యా అన్నారు. 40 ఏళ్ల నుంచి వైఎస్ కుటుంబం సర్పంచులు చైర్మన్గా ఉంటున్నారని పులివెందుల ప్రాంతంలోనీటి సమస్య ఉందని మాట్లాడడం సరి కాదన్నారు. మరి మాట్లాడే వారికి బుర్ర ఉందో లేదనుకోవాలో అన్నారు. వాటర్ గ్రిడ్డు పథకం రాకముందు సిబిఆర్ నుంచి 1040 పల్లెలకు నీటి సరఫరా పథకం నడుస్తుందన్నారు. వేంపల్లి పాతపట్నం నుంచి 18 పల్లెలకు చక్రాయపేట మండలంలో కే రాజు పల్లి నుంచి వాటర్ స్కీం నడుస్తుందన్నారు. వైయస్సార్ హాయంలోనే నక్కలపల్లి నుంచి సమ్మర్ స్టోరేజ్ స్కీం ద్వారా పులివెందులకు నీళ్లు అందించ డం జరిగిందన్నారు. నీళ్ల విషయంలో ఎలాంటి రాజి లేకుండా ప్రజలకు ఎవరు ఇబ్బందులు పడకుండా ఇంతకాలం పనులు చేపట్టడం జరిగిందన్నారు. 18 నెలలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పులివెందుల మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా నిధులు ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. పథకాల నిర్వ హణ ఎక్కువైతుందని ఈ వాటర్ గ్రిడ్ తీసుకురా వడం జరిగిందన్నారు. పులివెందుల ప్రాంతంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరడం తప్పే ముందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న ఏమి అభివృద్ధి చేశారని ఆయన బీటెక్ రవిని ప్రశ్నించారు. బీటెక్ రవి నువ్వు వెటకారంగా మాట్లాడేది మానుకుంటే మంచిదన్నారు. నీకు సలహాలు ఇచ్చే మనిషి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే నష్టపోతారని మెడికల్ కాలేజీ పక్కలో ఉన్న నీ స్నేహితుడు సలహాలు నీకు ఇవ్వలేదా అన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో 70 శాతం బియ్యం అక్రమ రవాణా అవుతూ కనీసం 30 శాతం కూడా రేషన్ పంపిణీ కావడంలేదని ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడంలో తప్పేముందన్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తున్నాయంటే దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి ల పుణ్యమే అన్నారు. ఎంతోమంది వ్యతిరే కించిన పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచడం వల్ల ఇది సాధ్యమైంది అన్నారు. గండికోట నుంచి సిబిఆర్ కు ఎత్తిపోతల పథకం ద్వారా వైఎస్ఆర్ తీసుకొచ్చారన్నారు. గండికోట ముంపు వాసులకు 1000కోట్ల పరిహారం ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ దే అన్నారు. కనీసం నాలుగు టీఎంసీలు కూడా నిలువ చేయని గండికోట ను 26 టిఎంసిల సామ ర్థ్యానికి తీసుకురావడం జరిగిందన్నారు. పరిహారం చెల్లించడం వలనే సిబిఆర్ లో 10 టిఎంసిల నీటి నిలువ చేసుకోగలుగుతున్నామ న్నారు. కడప జిల్లాలో నీటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నింపు కుంటున్నామంటే ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి కారణమైన విషయాన్ని టిడిపి నేతలు మర్చిపోయారని ఇప్ప టికైనా తెలుసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లేదు రాగానే మీరు చేసిన ఘనకార్యాలు అన్ని ఇన్ని కావన్నారు. మొదటి సంక్రాంతి రోజు నే 10 కోట్ల ముగ్గురాయిని ఒక రాత్రుల్లోనే దోచేసిన మహనీయుడు ఈ బీటెక్ రవి అన్నారు. ఏడాది పొడవునా ఒక గంట కూడా ఖాళీగా లేకుండా పాపాగ్ని నది నుంచి ఇసుక అక్రమంగా తరలించ డం జరిగిందన్నారు. ఇష్టం వచ్చినట్టు ఊరు ఊరునా జూదం, అసాంఘిక కార్యకలాపాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా అడ్డుకుంటే ప్రశ్నిస్తే వైసీపీ కార్యకర్తల పైన నాయకుల మీద తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపు తున్నారన్నారు. మీరు చేసిన ఘనకార్యాలు ఏమి చూసి సంతృప్తి చెందారో మాకు అర్థం కావట్లేదు అన్నారు. బీటెక్ రవి మాట్లాడేటప్పుడు చరిత్ర తెలుసుకొని అవగాహనతో మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సాంబశివారెడ్డి, లింగాల మండలం కన్వీనర్ అంబకపల్లి బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ అసుపత్రిలో పండ్లు బెడ్లు పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్. డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పుట్టినరోజు సందర్భంగా. ఆయన అభిమానులు. శ్రేయోభిలాషులు. పోరుమామిళ్ల ప్రభుత్వ హాస్పిటల్ నందు. రోగులకు పండ్లు. బ్రెడ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. రాళ్లపల్లి నరసింహులు. పోరుమామిళ్ల వైస్ ప్రెసిడెం టు .బిసి నాయకులు . ఎం.గుర్రప్ప. పోరుమామిళ్ల గ్రామపంచాయతీ వార్డు నెంబర్లు హుస్సేన్ పీరా. నాయబ్ రసూల్. గురయ్యా. మనీ. రవిచంద్ర రెడ్డి. పుల్లారెడ్డి. సుబ్రహ్మణ్యం.ఎస్సీ సెల్ కార్యదర్శులు కె బాబు. లక్కినేని ఓబయ్య (జెకె) జాన్సన్. రమణ. ప్రభాకర్. ఇంకా. అభిమానులు శ్రేయోభిలాషులు.ని కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వెయ్యడం జరిగింది. ఆ తర్వాత మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్. రాళ్లపల్లి నరసింహులు. మాజీ ఉపసర్పంచ్. పోరుమామిళ్ల. వార్డు నెంబర్లు.ని హుస్సేన్ పీరా. గురప్ప. వారు మాట్లాడుతూ. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పుట్టినరోజు సందర్భంగా . పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలోరోగులకు .పండ్లు .బ్రెడ్లుఇవ్వడం జరిగిందని నాగార్జున రెడ్డి ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని. ఇంకా ఉన్నత పదవులను. పొందాలని. ఆ దేవుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామని. ప్రజల్లో ఒక మంచి స్థానాన్ని సంపాదించుకున్న .సీనియర్ నాయకులని. మరియు.వారి తల్లి సీనియర్ నాయకు రాలు. శ్రీమతి కృష్ణమ్మ వెంట ఉంటూ ప్రజా సేవ చేసే వారిని. ఆమె కుమారునిగా. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని వైఎస్ఆర్ కుటుంబానికి .వీరి కుటుంబానికి .మొదటి నుంచి మంచి సంబంధాలు ఇప్పటికీ ఉన్నాయని. వైయస్సార్. మరియు వారి కుటుంబ సభ్యులు పోరుమామిళ్ళకు ఎప్పుడు వచ్చినా వారి ఇంటిలోనే ఉండేవారని. వారన్నారు.

## ఉత్తర ద్వారా దర్శనంతో సకల శుభాలు కలగాలి

### ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

### వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఉత్తరద్వార దర్శనంతో ప్రజలందరికీ సకల శుభా లు సిద్ధించాలని, పూజ, జపం, ధ్యానం , ఉపాసన సాధనాల ద్వారా మానవుడు మనసును మాధవుడి పై లగ్నం చేయాలని బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి, తెలిపారు. పులివెందులలోని పద్మావతి సమేత వెంకట రమణుడి ఆలయంలో మంగళవారం నిర్వహించే వైకుంఠ ఏకాదశి కార్యక్రమం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి విశిష్టతను శ్రీమహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతోభూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనం ఇస్తాడని కనుకనే దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు సంతరించుకున్నదని, ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశి లతో సమానమైన పవిత్ర తను సంతరించుకున్నదని ఆయన తెలిపారు. అదేవిధంగా మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడు అని తెలిపారు. అన్న విశ్వాసం కలదని, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని అనుగ్రహంతో ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి మనిషి భగవంతుడు పై నమ్మకం విశ్వాసంతో చేసే ప్రతి పనిలోనూ భగవంతుడు ఉంటాడని అన్నారు. ప్రతి ఒక్కరు ఈర్ష అసూయ ద్వేషాలు తగ్గించుకోవడం అలవర్చుకోవాలని, మనిషికి మనిషికి సహాయం చేసే గుణం సేవ తత్వం ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలని తెలియజేశారు.

# నగరపాలక సంస్థ ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక

### మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ:

సోమవారం నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కమిషనర్ ఎన్ మనో జ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన శా ఖాధికారులతో సమీక్ష నిర్వహి శీచారు.ప్రజల సమస్యలు త్వ రితగతిన పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు తగి న సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఏ విభాగానికి సంబంధినిచిన సమస్యలు అయిన ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో అద నపు కమిషనర్ రాకేష్, ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి,డిప్యూటీ కమి షనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శైలజ,హెల్త్ ఆఫీసర్ రమేష్ అన్ని శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



## హోరా హోరీగా అస్మిత కే లో ఇండియా సౌత్ జోన్ -బాలికల హాకీ పోటీలు



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలో వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అస్మిత కే లో ఇండియా సబ్ జూనియర్ సౌత్ జోన్ బాలిక ల హాకీ పోటీలు నాలుగవ రోజు హోరా హోరీగా సాగాయి.కర్ణాటక కేరళ మధ్య జరిగిన మొదటి మ్యాచ్ లో కేరళ టీం పై కర్ణాటక 7 గోల్స్ తో విజయం సాధించారు.అలాగే కర్ణాటక - కేరళ జట్ల మ్యాచ్ కు హాకీ ఆంధ్రప్రదేశ్ ట్రెజరర్ థామస్ పీటర్ గెస్ట్ గా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ తమిళనా డు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో తమిళనాడు జట్టుపై 6 గోల్స్ తో ఆంధ్ర ప్రదేశ్ విజయం సాధిం చింది అని టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.భవాని శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్య క్రమంలో హాకీ కడప అసోసియేషన్ చైర్మన్ శ్రీనివా సులు, హాకీ కడప సెక్రెటరీ శేఖర్, అనంతపురం సెక్రటరీ అనిల్ కుమార్, ప్రకాశం జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ రవికుమార్ పాల్గొన్నారు.

## అమ్మ స్మారకార్థం దివ్యాంగులకు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి రైస్ కుక్కర్లు వితరని

ప్రజాభూమి,పులివెందుల టౌన్

వైఎస్ఆర్సిపి సింహాద్రిపురం మండల ఇంచార్జ్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాతృమూర్తి దివంగత లక్ష్మీనరసమ్మ ప్రధమవర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దేవిరెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్రమంలో ప్రముఖులు, ఆమె చిత్రపటానికి పూలమా లవేసి ఘననివాళి అర్పించారు.వారి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండునిమిషాల పాటు మోనం పాటించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి సమకూర్చిన ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లు 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సేవాస్ఫూర్తిని పలువురు అభినందించారు.ఈకార్యక్రమంలో సారెడ్డి కృష్ణా రెడ్డి, సురేష్ నాయక్, పార్నపల్లె నాయుడు, ఎర్రగుడిపల్లె కౌన్సిలర్ బొగ్గిటి పురుషోత్తం, వైఎస్ ఆర్సిపి చేనేత విభాగం అధ్యక్షులు ఈశ్వరయ్య, అరుణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.




## రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి - ఆర్డీవో చిన్నయ్య

ప్రజా భూమి తొండూరు:



రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవో చిన్నయ్య అధికారులకు సూచించారు. సోమవారం తొండూరులోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.రామచంద్ర అధ్యక్షతన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు,ప్రజలు పలు సమస్యలపై ఆర్డిఓకు వినతులను సమర్పించారు. రైతుల సమస్యల పట్ల అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణారెడ్డి,మండల సర్వేయర్ రాఘవేంద్ర,ఆర్ఐ నాగరాజు,వీఆర్వో మధుసూదన్,రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పోరుమామిళ్లలో హిందూ సమ్మేళనము విజయవంతం బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిసెట్టి సుప్రజ

ప్రజా భూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడిన హిందూ సమ్మేళనం నభూతో న భవిష్యత్తు అని బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి ఎన్.సుప్రజ విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కార్యకర్తలు, హిందుత్వ సంస్థల ప్రతినిధులు, హిందుత్వ అభిమానులు సమిష్టి కృషితో పోరుమామిళ్ల పట్టణంలోని హిందూ బంధువులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించినందుకు వారి అందరికీ ప్రత్యేక ధన్యవాదములు ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమ్మేళనాలను ఘనంగా నిర్వహించాలని ఆమె కోరారు. సమాజంలో విలువల పరిరక్షణకు, ధార్మిక కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా వంతు సహకారం అందిస్తూ, మాకు తెలిసిన అందరిని కూడా ఈ ధర్మకార్యంలో పాల్గొనేటట్లు చూస్తానని ఆమె ఈ సందర్భంగా అన్నారు.గౌరవనీయులు పెద్దలు డాక్టర్ శివ రామానంద సరస్వతి ఈ సమ్మేళనంలో పాల్గొని, హిందువులు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే విషయాలపైన మార్గదర్శనం ఇవ్వడం ఈ సమ్మేళనంలో ఒక ప్రత్యేకత అని ఆమె అన్నారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధి పై ఆందోళన వద్దునిమలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామ




ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

లక్కిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హెచ్ ఓ డి విష్ణు ప్రసాద్ మరియు హెడమాస్టర్ రమేష్ తో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిచారు ఈసందర్భముగా జి. జయరామయ్య సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ నేల గడ్డియందు గల క్రిముల వల్ల వచ్చే స్క్రబ్ టైపస్ వ్యాధిపై అందరిలో అవగాహన అవసరమని ఆందోళన పడవద్దని అన్నారునివ్యాధి లక్షణాలు తీవ్ర తల వంటి నొప్పులతో కూడిన జ్వరం, శరీరము పై దద్దుర్లు, కండ్ల కళక లక్షణాలతో మొదలయ్యే స్క్రబ్ టైపస్ వ్యాధి రికెట్సియా అనే బాక్టీరియా సంక్రమణ కలిగి ఉన్న చిక్కర మైట్స్ కుట్టిన వ్యక్తికి ఈ వ్యాధి వస్తుందని,నిరక్త పరీక్షల ద్వారానే కనుగొనే ఈ వ్యాధి వ్యక్తినుండి వ్యక్తికి రాదని, ప్రాణాంతకమే లేని ఈ వ్యాధికి వ్యాక్షిన్లు లేవని,నివ్యాధి నివారణ చర్యల్లో భాగంగా..ఎలుకలు, చుంచు, చిట్టి ఎలుకలు పందికొక్కులు నిర్మూలించాలని మరియు ఇవి సంచరించే ప్రాంతాల్లోని గడ్డిపై నిద్రించుట,కూర్చోనుట చేయరాదని.నివాస ప్రాంత పరిసరాల్లో గడ్డిపై గమాక్స న్ మలాథియన్,లాంటివి పిచ్చికారి చేయాలని వ్యాధులపై అవగాహన సబ్ యూనిట్ అధికారి కల్పించారు.ని కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది మరియు రాజేంద్రప్రసాద్. శివ కుమార్. శివరంజని దీప్తి సి హెచ్ ఓ ఎం.ఎల్.హెచ్.పి లు ఆరోగ్య కార్యకర్తలు బేబీ. భూదేవి. పుష్పలత. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్ ప్రమాదాలు అరికడదాం

### సెల్ ఫోన్ ప్రయాణం వద్దు-ప్రాణాలు ముద్దు

ప్రజాభూమి, పులివెందుల

ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్ ప్రమాదాలు అరికడదామని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో సోమవా రం 6 వ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం వాలంటీర్ లచే రోడ్ ప్రమాదాల పై నిర్వహించిన అవగాహనా ర్యాలీ ని మహాత్మా గాంధీ కూడలి నుండి వారు ప్రారంభించారు. గాంధీ కూడలి నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్, పాత ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా పూల అంగళ్ల కూడలి వరకు సాగిన ఈ ర్యాలీ లో సెల్ ఫోన్ వద్దు-ప్రాణాలు ముద్దు, బైక్ ప్రయాణం లో హెల్మెట్,కారు ప్రయాణాలలో షీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్ లు చూసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిం చండి రోడ్ ప్రమాదాలు అరికట్టండి అనే నినాదా లతో హోరెత్తించారు. రోడ్ మార్గంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించమని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, ఆటో లలో పరిమితి మించి ప్రయాణికులతో ప్రయాణం ప్రమా దం అని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనాలు ఆపి విద్యార్థిని లు అవగాహన కల్పించారు.



# ఆంధ్ర తమిళనాడు సరిహద్దులో ఏడేళ్లుగా నిలిచి ఉన్న గ్యాస్ లారీలు





నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలోని తిరుపతి-చెన్నై హైవే పక్కన పక్కన ఉన్న ఓ టింకరింగ్ షాపు వద్ద రెండునిగ్యాస్ ట్యాంకర్ లారీలు గత ఏడేళ్లుగా నిలిచి ఉన్నాయి. దీర్ఘ కాలంగా లారీలు అక్కడే ఉండడంతో స్థానికులు వీటిపై జోరుగా చర్చించుకుంటున్నారు. ఆ టింకరింగ్ షాపుకి చెందిన వ్యక్తులు గత కొంత కాలంగా ఆ లారీల నుంచి కొన్ని భాగాలను విడదీసి ఇతర లారీలకు అమర్చి సొమ్ము చేసుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై నాగలాపురం ఎస్ఐ సునీల్ కు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ, కానిస్టేబుల్ నటరాజ్ ఆదివారం ఆ లారీలు ఉన్న స్థలానికి వెళ్లి పరిశీలించారు. వాటి నెంబర్ల ఆధారంగా ఆవాహనాలు అనిల్ ట్రాన్స్పోర్టుకు చెందినవిగా గుర్తించిన ఎస్ఐ అనిల్ ని ఫోన్ ద్వారా సంప్రదించారు. ఈ లారీలు సూళూరుపేటకి చెందిన ఓ ప్రజా ప్రతినిధికి సంబందించినవని, ఆయన గత కొంత కాలం ముందు మృతిచెందారని తెలిపారు. ఈ లారీలపై వెంకటగిరి ఇండియన్ బ్యాంకులో రుణం పొంది ఉండడంతో గత రెండేళ్ల ముందు ఈ లారీలను ఆ బ్యాంకుకు అప్పగించినట్లు అనిల్ ఎస్సైకి వివరించారు. దీనిపై ఎస్ఐ ఈ లారీలకు సంబందించిన పూర్తి రికార్డులను బ్యాంకు వివరాలను తమకు అందించాలని అనిల్ ను ఆదేశించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి లారీలను బ్యాంకుకు అప్పచెబుతామని ఎస్ఐ తెలిపారు. కాగా పోలీస్ అధికారులు తెలిపిన వివరాల మేరకు రెండేళ్ల క్రితం బ్యాంకు అధికారులు స్వాధీనం చేసుకున్న ఈ లారీలు గత ఏడేళ్లుగా ఇక్కడెందుకున్నాయన్న అనుమాలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ లారీ నుంచి కొన్ని వస్తువులను విడదీసి ఇతర లారీలకు అమర్చి టింకరింగ్ షాపు వారు సొమ్ము చేసుకోవడమేంటి? అనిల్ ఇచ్చిన సమాధానం పొంతనలేని విధంగా ఉంది. దీనిపై పోలీసులు లోతుగా విచారించినట్లయితే పలు ఆసక్తి కరవిషయాలు వెలుగు చూసే పరిస్థితి ఉందనే స్థానికులు చర్చించుకుంటున్నారు.

# ప్రమాదపు అంచున శ్రీకాళహస్తి, తడ ప్రధాన రహదారి

- గ్యాస్ పైప్ లైన్ పనుల అనంతరం పూడ్చని గుంతలే కారణం
- తక్షణ చర్యలు కోరుతున్న వాహనదారులు





ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని ఎన్టీఆర్ నగర్, వరదయ్యపాలెం మండలం సరిహద్దు ప్రాంతంలో ఉన్న శ్రీకాళహస్తి, తడ ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదకర స్థితికి చేరింది. గత కొన్ని నెలల క్రితం తులాని ప్రాజెక్టు సంస్థ గ్యాస్ పైప్ లైన్ పనుల కోసం రహదారి పక్కన పైప్ లైన్ నిర్మాణం చేపట్టి తవ్విన గుంతలను సరిగా పూడ్చకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో ఆ గుంతలు మరింత విస్తరించి రహదారి కోతకు గురవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీలు వెళ్లే సమయంలో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బి.ఎన్.కండ్రిగ, వరదయ్యపాలెం మండలాలకు చెందిన ప్రజలు నిత్యం శ్రీసిటీలోని పలు పారిశ్రామిక కంపెనీలకు ఉద్యోగాల నిమిత్తం ఈ రహదారి మీదే రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు చెబుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న రహదారిని మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు...

# ఎస్ వి అగ్రికల్చర్ విద్యార్థులు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన, క్షేత్ర సందర్శన

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్





తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల (ఎస్.వి. అగ్రికల్చరల్ కాలేజ్) మూడో సంవత్సరం బి.ఎస్.సి. వ్యవసాయంవిద్యార్థులు (100 మంది) ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకునే విధంగా తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు వ్యవసాయ నిపుణుడు, శిక్షకులు ,డి. అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని విద్యా పర్యటనగా సందర్శించారు. ఈ పర్యటనకు కళాశాల సహాయ ఆచార్యురాలు డా. కె. నవ్య జ్యోతి విద్యార్థులను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, రసాయన రహిత సాగు విధానాలు, జీవామృతం, ఘన జీవామృతం తయారీ విధానం, దేశీ ఆవుల వినియోగం, నేల సారాన్ని పెంపొందించే పద్ధతులు మరియు తక్కువ ఖర్చుతో స్థిరమైన దిగుబడులు సాధించే మార్గాలపై విద్యార్థులకు విశదంగా వివరించారు. విద్యార్థులు క్షేత్రంలో అమలు చేస్తున్న వివిధ ప్రకృతి సాగు పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించి, అనుభవపూర్వకంగా అవగాహన పొందారు. ఈ విద్యా పర్యటన తమకు ఎంతో ఉపయోగకరంగా ఉండిందని, భవిష్యత్తులో రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభదాయకమైన మార్గదర్శకత్వం అందించగలమనే నమ్మకం కలిగిందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి వ్యవసాయం పట్ల విద్యార్థుల్లో ఆసక్తి మరింత పెరిగిందని డా. కె. నవ్య జ్యోతి పేర్కొన్నారు.

# తిరుపతి పార్లమెంటరీలో పనబాక లక్ష్మి బాధ్యతలు స్వీకరణ

## పనబాక లక్ష్మికి అభినందనలు తెలియజేసిన చిట్టమూరు మండల కన్వీనర్ కిషోర్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

తెలుగుదేశం పార్టీ నూతన తిరుపతి జిల్లా అధ్యక్షురాలిగా పనబాక లక్ష్మి పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంలో చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,మండల నాయకులు కలిసి ఆమెను అభినందనలు తెలిపారు. పనబాక లక్ష్మి రాజకీయ అనుభవం, ప్రజాసేవ పట్ల ఉన్న కట్టుబాటు, తిరుపతి ప్రజల ఆశలతో కలిసిన ఈ వేడుకలో పార్టీ కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. మహిళా నాయకత్వానికి బలమైన వేదికగా ఈ నియామకం నిలుస్తుందని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేశాయి. పనబాక లక్ష్మి మాట్లాడుతూ తిరుపతి జిల్లా రాజకీయ వేదికపై ప్రజల సమస్యల పరిష్కా రానికి నూతన సంకల్పంతో ముందడుగు వేస్తా మని, చంద్రబాబు నాయుడు నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తానని పనబాక లక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ఆరూరు గిరి నాయుడు, రాజేష్ రెడ్డి,పాల్గొన్నారు.

# జనసేన ఆత్మీయ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పాటు మండలం కందాడు గ్రామంలో ముఖ్య అతిథులుగా పాల్గొని(శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి చైర్మన్ కొట్టే.సాయి, శ్రీదండి రాఘవయ్య, కళత్తూరు జయప్రకాష్ ఏర్పేడు మండలం జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించిన కిరణ్ రామిశెట్టి మరియు కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన కందాడు జనసేన నాయకులు మునిశేఖర్, వంశీ దిలీప్, రాజశేఖర్, జనసేన నాయకులు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో రాబోవు రోజులలో జనసేన పార్టీ బలోపేతానికై కార్యాచరణ సిద్ధం చేసుకుని పార్టీ కమిటీల నిర్మాణం గురించి నాయకులు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, దేవస్థానం పాలక మండలి సభ్యులు దండి రాఘవయ్య, పసుపులేటి.నవీన్, చిరంజీవి, ఏర్పేడు నాయకులు దిలీప్, వంశీ, మోహన్, శరవణ, వీరమహిళ జమున, జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది...

# సుభదిన్ భోజన్ విద్యార్థులకు కోవా, జాంగ్రీ, అరటిపండులు పంపిణీ



ఎంఈఓ రవీంద్రనాథ్

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రి

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని పల్లమాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సుభదిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేకంగా కోవా, జాంగ్రీ, మరియు అరటిపండును మొదటి మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపడం లక్ష్యంగా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఆనందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా పాఠశాల పై మంచి అభిప్రాయం ఏర్పడేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా డాక్టర్ పనబాక లక్ష్మీ బాధ్యతల స్వీకరణ

## -ఈ కార్యక్రమానికి హాజరైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి







ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట రోడ్డులోని తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు, మాజీ ఎంపీ, టిటిడి బోర్డు సభ్యులు అయిన డాక్టర్ పనబాక లక్ష్మీ, బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ అండ్ టిటిడి ఎక్స్ - ఆఫిషియో బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరై నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పనబాక లక్ష్మీకి పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణ, ఐక్యత, ప్రజాసేవే తెలుగుదేశం పార్టీ బలం అని స్పష్టం చేస్తూ..రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల మధ్యకు మరింత బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 428 అర్జీలు





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

నిప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 428 అర్జీలు అందాయి. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించడం జరిగినది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివ శంకర్ నాయక్, సుధారాణి, రోజ్మాండ్ లు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, అనంతరం ఆన్లైన్ నమోదు తో సిబ్బంది అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ -270, పంచాయతీ రాజ్-40, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-29, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్-1, రిజిస్ట్రేషన్ శాఖ- 3, సివిల్ సప్లైస్ -4, మెప్మా- 1, సోషల్ వెల్ఫేర్ -1, స్కిల్ డెవలప్మెంట్- 1, విద్యుత్ శాఖ- 3, పాఠశాల విద్యాశాఖ- 3, వ్యవసాయ శాఖ-2, కో-ఆపరేటివ్ సొసైటీస్-1, ఎండోమెంట్- 2, సెర్ప్ -19, పోలీస్ - 20, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ - 2, పబ్లిక్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్ - 3, జిల్లా సహకార ఆరోగ్య సేవలు - 1, ఎస్ ఎస్ ఎల్ ఆర్ - 8, సమగ్ర శి అభియాన్ - 1, గ్రామీణ నీటి సరఫరా - 2, టిటిడి - 5, టూరిజం -1, రవాణా శాఖ -1, బ్యాంక్ - 1, నీటి వనరులు - 1, కార్మిక శాఖ - 1, ఏ పి ఎస్ ఆర్ టి సి - 1, మొత్తం 428 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ ఐ కేర్ నేతృత్వంలో ఈశ్వరవాక లో నేత్ర వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలం ఈశ్వరవాకలి గ్రామం నందు డిసెంబర్ 31 వ తేదీ బుధవారం నేత్ర వైద్య శిబిరంలి జరుగుతుం దని ఎం. వి.రావు. ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. మోహన్ కృష్ణ మాట్లాడుతూ కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ.ముప్పవరపు వెంకటేశ్వర రావు మరియు వారి శ్రీమతి ముప్పవరపు. ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఎం.వి.రావు.ఫౌండేషన్. ఆధ్వర్యంలో కోట పట్టణానికి చెందిన రమేష్ ఐ.కేర్. ఆసుపత్రి అధినేత, ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ లో నైపుణ్యం పొందిన నేత్ర వైద్య నిపుణులు డాక్టర్. వి.రమేష్ కుమార్ మరియు వారి సిబ్బందితో ఈశ్వరవాకలి జడ్ పి హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు,వారి కుటుంబ సభ్యులకు మరియు గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలను కంప్యూటర్ ద్వారా పరీక్షించెదరు. కంప్యూటర్ పరీక్షల అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను తక్కువ రేటుకే సరఫరా చేయబడును. కంటి సమస్యలతో బాధపడే వారికి అదే విధంగా కంటిలో శుక్లాలు,ఇతర సమస్యలు ఉన్నవారిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని కంటి ఆసుపత్రుల్లో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని లీలా మోహన్ కృష్ణ తెలిపారు. కావున ఈ అవకాశన్ని.చిట్టమూరు మండలం మరియు ఈశ్వరవాక గ్రామ ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎం. లీలా. మోహన్. కృష్ణ కోరారు.లికంటిలో శుక్లాలు ఉన్నవారు ఆపరేషన్ నిమిత్తం వారి ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని వస్తే అదే రోజు నెల్లూరులో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తాం అని లివివరాలకు 9440096224,, కేదార్ సార్ :7995643445, సంతోష్ సార్ :9440081920,లినంబర్లకు తెలపగలరని సూచించారు.

# రైతులు రీ సర్వే ను సద్వినియోగం చేసుకోండి



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రీ సర్వే కార్యక్రమమును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మాన్యాల నట్టు, జమీన్ కొత్తపాలెం గ్రామాలలో రీ సర్వేపై గ్రామసభలు డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమం జరిగేటప్పుడు రైతులందరికీ తెలియజేయాలని అధికారులను ఆయన కోరారు, ఎలాంటి అవ్వకతాకులు జరగకుండా రైతులకు అడంగల్, వన్ బి ద్వారా రీ సర్వే లో కొలతలు ప్రకారం భూమి హద్దుల ద్వారా రీ సర్వే కొనసాగించాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రైతులకు కొనుగోలు ద్వారా కానీ,నోషనల్ ఖాతాలో ఉన్న భూములకు సంబంధించి రెగ్యులర్ ఖాతాలోకి భూములను చేసుకోవచ్చునన్నారు,రెగ్యులర్ ఎల్.పి నంబరు రైతు పేరుతో వస్తుందన్నారు,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, జమీన్ కొత్తపాలెంలో 320 ఎకరాలు,మాన్యాల నట్లు 341 ఎకరాలు అడంగల్ ద్వారా ఉన్నాయన్నారు,ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వో శ్రీనివాసులు,రెవిన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధిగా కుంచం దయాకర్ నియామకం

## -నాయకులకు కృతజ్ఞతలు







ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా తనను నియమించిన సందర్భంగా కుంచం దయాకర్ గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని పెంచలకోన మాజీ చైర్మన్ తానంకి నానిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాశం. సునీల్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా విస్తృతంగా తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని దయాకర్‌కు సూచించారు. గూడూరు నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు నిత్యం ప్రజల్లో చర్చకు వచ్చేలా ప్రజల మధ్య ఉండి పని చేయాలని సూచించినట్లు దయాకర్ తెలిపారు. పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ.. నాయకత్వం తన పై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా కుంచం దయాకర్ పేర్కొన్నారు...

# అఖిల భారత సిఐటియు మహా సభలను విజయవంతం చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట టౌన్



విశాఖపట్నంలో ఈ నెల 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు జరుగునున్న సిఐటియు 18వ అఖిల భారత మహా సభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివ కవి ముకుంద అన్నారు. నాయుడుపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ నుండి మార్కెట్ సెంటర్ వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..1970లో ఏర్పడిన సిఐటియు 70 తర్వాత రెండవ దశ కార్మిక ఉద్యమంలో సిఐటియు పాలక వర్గాల నుంచి తీవ్రమైన నిర్బంధాన్ని ఎదుర్కొందన్నారు. నిర్బంధ నుంచి సిఐటియు దేశంలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించిందని తెలిపారు. 1974లో చారిత్రాత్మక రైల్వే పోరాటాన్ని నిర్వహించి కాంట్రాక్టు కార్మికులు రద్దు చట్టం నుంచి వలస కార్మికుల చట్టం వరకు హక్కులతో కూడిన అనేక చట్టాలను సాధించిందని చెప్పారు.1991 తరువాత సరళీ కరణ విధానాలను వ్యతిరేకిస్తూ ఛాంపియన్ గా నిలిచిందని అన్నారు. జాతీయ సమ్మెలలో చురుకైన పాత్ర నిర్వహించిందని తెలిపారు. ఈ మహా సభను కార్మిక, కర్షక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి సతీష్ మాట్లాడుతూ.. బండికి అన్ని పేపర్లు ఫోర్సులో ఉన్న బండి కండిషన్లో ఉన్న ప్రభుత్వ రాబడి కోసం పోలీసులు అనేక రకమైన కేసులు పెట్టి ఫైన్లు వేస్తూ డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ కాలేషా, శ్రీనివాసులు మాట్లాడుతూ.. కార్మికులకు ఆప్కాస్ లో లేని కార్మికులను అప్కాస్ లో చేర్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. 1987 నుండి ఇప్పటి వరకు పెర్మనెంట్ కానీ కార్మికులను ప్రభుత్వం గుర్తించి వారిని పెర్మనెంట్ చేయాలని కోరారు. డ్యూటీలో చని పోయినటువంటి కార్మికుల కుటుంబ సభ్యులను ఆప్కాస్ లో తీసుకోవాలని నల్ల చట్టాలను రద్దు చేయాలని లేబర్ కోర్స్ రద్దు చేయాలని అన్నారు. ఎస్.కె అబ్దుల్లా మాట్లాడుతూ.. పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమలలో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఉద్యోగ భద్రత,కనీస వేతనం, పిఎఫ్.వి.ఎస్.ఐ.బోనస్, అరియర్స్ సేఫ్టీ పరికరాలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలబ పై లేబర్ అధికారులు పరిశ్రమల పై తనిఖీలు నిర్వహించి చట్ట ప్రకారం రావలసిన రాయితీలన్నీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, ముని రాజా, రామ చంద్రయ్య, శ్రీధర్, పలువురు సిఐటియు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ప్రజా సమస్యలపై దృష్టి సాధించండి



ప్రజాభూమిప్రతినిధి -నగరి

ఎన్నడూ లేని విధంగా నగరి పట్టణంలో టిప్పలు అధికసంఖ్యలో తిరుగుతోందని ఈ కారణంగా ట్రాఫిక్ సమస్య రావడంతో పాటు దుమ్ము, దూళి, కంకర గాలికి ఎగసి వాహనదారులపై పడుతోందని మున్సిపల్ అధికారులు వాటిపై చర్యలు చేపట్టాలని మున్సిపల్ కౌన్సిల్ అధికారులకు విన్నవించుకుంది. సోమవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. తొలుత మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బడ్జెట్ అంచనాలను సిబ్బంది కౌన్సిల్‌కు వివరించారు. 2025-26 రివైజ్డ్ బడ్జెట్ మేరకు ఆదాయం రూ.37.61 కోట్లు చూపగా ఖర్చులు రూ. 22.47 కోట్లు చూపారు. 2026-27 ఏడాదికి ఆదాయం రూ.45.19 కోట్లు అంచనా వేయగా ఖర్చులు 30 లక్షలుగా అంచనా వేశారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పండగలు సమీపిస్తున్నందున వీధి ధీపాలు అన్నీ వెలిగేలా చెయ్యాలన్నారు. దీపాలు లేనిచోట కొత్త దీపాలు వెయ్యాలన్నారు. ప్రతి ప్రాంతంలోను దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. 17 సచివాలయాల్లో స్ప్రేర్లు ఉన్నాయని దోమల మందులు ఎందుకు కొట్టడం లేదని శానిటరీ అధికారులను ప్రశ్నించారు. ప్రజారోగ్యంపై దృష్టిసారించాలన్నారు. తాగునీటి పైపులు పలు ప్రాంతాల్లో పగిలిపోవడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఈ అంశంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మున్సిపల్ డీఈ రవీంద్ర, మేనేజర్ శేఖర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ కి స్వాగతం నినిరాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్





దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ కి.ఆలయ అతిథి గృహం వద్ద భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్ ఆత్మీయ స్వాగతం తెలియజేయటం జరిగనది. ఆలయం నందు వారు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల దర్శనం తదనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, మరియు ఆలయ అధికారులతో కలిసి వారికి స్వామి అమ్మవార్ల చిత్రపఠం, తీర్థ. ప్రసాదాలు అందజేయడం జరిగనది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ రెడ్డి, నికోనేటి.అయ్యప్ప, సజ్జా.హరీష్, సిద్దు.రాయల్, శ్రీధర్, రవి రాయల్, దీపక్ యాదవ్ పాల్గొన్నారు...

## సినిమా హాల్ రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సినిమా ఫ్లెక్సీని తొలగించండి

### -ఏఐ వైఎఫ్ కన్వీనర్ సాయి కుమార్




ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ ఏ.సాయి కుమార్ ఆధ్వర్యంలో భ్రమరాంబ థియేటర్ మెయిన్ రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సినిమా ఫ్లెక్సీ వల్ల వెంకటగిరి ప్రజలు రోడ్డు దాటేటప్పుడు యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ప్రజలకు ఇబ్బంది కలిగించే రోడ్డు మధ్యలోని ఫ్లెక్సీలను తొలగించాలని వెంకటగిరి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ ఏ.సాయికుమార్ సభ్యులు ఎల్.సెల్వ కుమార్, డి.సాయిరాం, రమేష్, హరి, తదితరులు పాల్గొన్నారు...

## గిన్నిస్ బుక్ అఫ్ రికార్డులో తిరుపతి జిల్లా డక్కిలి మండలం బాలికకు చోటు..!

ప్రజాభూమి ప్రతినిధి డక్కిలి



తెలంగాణ ప్రభుత్వం మరియు భారత్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన కూచిపూడి నాట్య ప్రదర్శనలో డక్కిలి ప్రాంతానికి చెందిన జోగి ఆరాధ్య కు గిన్నీస్ బుక్ అఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది ఈ కార్యక్రమం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో 7500 మంది దేశ విదేశాల నర్తకిలతో నిర్వహించారు బాలికను గిన్నీస్ బుక్ అఫ్ వరల్డ్ ప్రతినిధులు మరియు కార్యనిర్వాహకులు అభినందనలు తెలియచేసారు.

## ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ గా ఘన విజయం

### రాము గుప్తాకి శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం




వైఎస్ఆర్సిపి శ్రీకాళహస్తి మాజీ అధ్యక్షులు మధుసూదన్ రావు

ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్నినిఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ బలపరిచిన ప్యానల్ సభ్యులలో శ్రీకాళహస్తి, అరుణ మెడికల్స్ అధినేత రాము గుప్తా ఘన విజయం సాధించిన సందర్భంగా..శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి నిశుభాకాంక్షలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని ఫార్మసిస్ట్ మరియు కెమిస్ట్ ల యొక్క చిన్న చిన్న సాంకేతిక సమస్యలకు పరిష్కారం చేయాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మన మధుసూదన్ రావు, కార్యదర్శి కొండేటి.గోపాల్, కోశాధికారి పెళ్లూరు.కార్తిక్ రెడ్డి, సీనియర్ సభ్యులు ఆనంద రాజ్ గుప్తా, అమర.జనార్దన్ రావు, నరసింహరాజు, నంద, ముని రెడ్డి, ప్రసాద్ రావు, చిన్నారావు, చరణ్, పి.ఎమ్ చంద్ర, అప్సర్ బాషా, శ్రీనివాసులు, మహేంద్ర నాథ్ రెడ్డి, ప్రకాష్, చక్రపాణి, బద్రీనాథ్, సూర్య, మోనిష్, వంశి, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## రైతు సంఘం ప్రథమ మహాసభ జయప్రదం

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనుమాల గురవయ్య




ప్ర్యజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని రోటరీ క్లబ్ ఆవరణంలో జరిగింది. మొదటగా జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ మహా సభకు ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ విచ్చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు. మాట్లాడుతూ.. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు మేరకు రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని నకిలీ విత్తనాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని నిమ్మ జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని 60 సంవత్సరాల పైబడిన ప్రతి రైతుకు 10,000 పెన్షన్ ఇవ్వాలని కౌలు రైతులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ఎరువులు విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఈ జిల్లా మహాసభలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల.గురవయ్య, చిన్ని రాజు, సుధాకర్ రెడ్డి, గోవింద రెడ్డి, పద్మనాభ రెడ్డి, రూరల్ మండల కార్యదర్శి మించల.శివ కుమార్, పట్టణ కార్యదర్శి రెడ్డ గోపి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున్, గూడూరు నియోజక కార్యదర్శి శశి, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు చారులత, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, సహాయ కార్యదర్శి మునిచెందు, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ యం వెంకటాచలం, (స్టీట్ వెన్డర్స్ నాయకులు జనార్దన్, మురళి మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి




ప్రజాభూమి ప్రతినిధి- శ్రీకాళహస్తి టౌన్

ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరిగే 18వ అఖిల భారత సిఐటియు మహా సభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పిలుపునిచ్చారు. సిఐటియు అఖిల భారత మహా సభలకు సంఘీ భావంగా సోమవారం పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోడీ మెడలు వంచేందుకు కార్మికులంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. నాయకులు గంధం.మణి, కుమార్, వెంకటేష్, వేణు, సుబ్రమణ్యం, ప్రసాద్, గురునాధం, సీ.గురవయ్య తదితరులు పాల్గొన్నారు...

## రైతులకు యూరియా బస్తాలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - పెళ్లకూరు



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు పంచాయతీలో సోమవారం కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న యూరియా బస్తాలను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల. సుబ్రహ్మణ్యంల ఆదేశాల మేరకు నాయుడుపేట ఏఎంసీ వైస్ చైర్మన్ కిలారి. గోపాల కృష్ణ యాదవ్, చిల్లకూరు పిఎసిఎస్ డైరెక్టర్ పెళ్ళకూరు గోపాలకృష్ణ లు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రైతులకు అవసరమైన యూరియా బస్తాలను సకాలంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి సిబ్బంది రాహుల్, నాయకులు బాలయ్య, భాస్కర్, గంగాబత్తిన శ్రీనివాసులు, కన్నడి.శ్రీనివాసులు, కర్పూరం వెంకటాచలపతి, వేంపల్లి వెంకటేశ్వర్లు, నెలవల.ప్రసాద్, ముసునూరు.శ్రీనివాసులు పాల్గొన్నారు...

## న్యూ ఇయర్ వేడుకల వేళ.. హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు

### యర్రావారిపాలెం ఎస్ ఐ విశ్వనాధ్ లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి - యర్రావారిపాలెం



యర్రావారిపాలెం ఎస్ ఐ విశ్వనాధ్ లోకేష్ మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా..ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు.తలకోన కు వచ్చే యువకులు మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌చేస్తే చట్టపరంగా చర్య లు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో తాగి బెదిరింపులకు పాల్పడడం, డీజేలు వాడితే మరియు రోడ్లు పై వెళ్ళే వారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు ఎస్ ఐ విశ్వనాధ్ లోకేష్ తెలిపారు.

## ఏపిటిఎఫ్ఇ 1938, 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని కారేపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపిటిఎఫ్ఇ1938, 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీరవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా..నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ఇ 1938 వరదయ్య పాలెం శాఖ అధ్యక్షులు వి.సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హిమంత్ మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ, పాఠశాల మరియు ఉపాధ్యాయుల మధ్య అనుసంధానం, విద్యార్థుల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెట్టబడింది. పాఠశాల అధికారులు ఈ కార్యక్రమం ద్వారా విద్యా, సామాజిక సంబంధాల పరంపరలను బలోపేతం చేస్తారని తెలిపారు...

## నాలుగు ఓవర్‌లోడ్ టిప్పర్లు సీజ్

ప్రజాభూమిప్రతినిధి - నగరి



ఓవర్‌లోడ్‌తో వెళుతున్న నాలుగు టిప్పర్లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. అధిక లోడ్ టిప్పర్ల కారణంగా రోడ్లు చిద్రమోతున్నట్లు ప్రజల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో ఆర్డీవో సూచనల మేరకు సోమవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సహకారంతో తనిఖీలు నిర్వహించామన్నారు. ఓవర్‌లోడ్‌తో వెలుతున్న నాలుగు టిప్పర్లను సీజ్ చేసి రూ. 91120 జరిమానా విధించామన్నారు. సీజ్‌చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తరచూ తనఖీలు నిర్వహిస్తామని బిల్లుల్లో తేడా వచ్చినా, ఓవర్ లోడ్ అని తేలినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 30 డిసెంబర్ 2025

# బస్సుల కొరతతో విద్యార్థుల అవస్థలు

## పిచ్చాటూరు లో విద్యార్థుల బస్సుల కొరతతో ఫుట్‌బోర్డు ప్రయాణాలు

## కిక్కిరిసిన ఆర్టీసీ బస్సులు- కళాశాలలకు ఆలస్యంగా చేరుతున్న విద్యార్థులు

ప్రతి రోజు ఉదయం పిచ్చాటూరు మండలంలోని బస్టాండ్ వద్ద విద్యార్థుల గుంపు పుస్తకాల బ్యాగు భుజాలపై, కళాశాలకు చేరుకోవాలనే తొందర ముఖాల్లో. ఎప్పటిలాగే బస్సు ఆలస్యం. వచ్చిందో లేదో అనుకుంటే వచ్చిన బస్సు అప్పటికే కిక్కిరిసి ఉంది. లోపల అడుగు పెట్టే చోటు లేదు. అయినా సరే, చదువుకోసం, భవిష్యత్తు కోసం ఫుట్‌బోర్డుపైనే ప్రయాణానికి దిగుతున్నారు విద్యార్థులు. వివరాలకు వెళ్తే...

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు రోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల కొరత కారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కిక్కిరిసిన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తోంది. నిలబడేందుకు కూడా చోటు లేకపోవడంతో, ప్రమాదకరమైన ఫుట్‌బోర్డు పై విద్యార్థులు ప్రయాణిస్తున్నారు

### సమయానికి రాని బస్సులు పెరిగిన ఆలస్యాలు

ఉదయం వచ్చే కొద్దిపాటి బస్సులు కూడా రద్దీగా ఉండటంతో విద్యార్థులు సమయానికి కళాశాలలకు చేరలేకపోతున్నారు. సాయంత్రం ఇంటికి చేరాలన్నా గంటల తరబడి ఆలస్యం అవుతోందని వారు వాపోతున్నారు. బస్సుల కోసం పడిగాపులు కాస్తూ, వచ్చిన బస్సుల వెనుక పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది.

### విద్యార్థుల సంఖ్యకు సరిపడని బస్సులు

ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు తప్ప మరో మార్గం లేకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సుల్లో 100 మందికి పైగా విద్యార్థులు ప్రయాణిస్తున్నారని చెబుతున్నారు. కనీసం నిలబడేందుకు కూడా అవకాశం లేకపోవడంతో ఊపిరాడకుండా ప్రయాణం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదమని తెలిసినా ఫుట్‌బోర్డు ప్రయాణమే

ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిసినా, కళాశాలలకు చేరుకోవాలంటే ఫుట్‌బోర్డు ప్రయాణమే మార్గంగా మారిందని విద్యార్థులు చెబుతున్నారు. ఈ సమస్యను ఇప్పటికే ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు.

### తల్లిదండ్రుల డిమాండ్ ఇలా

ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సులు నడపాలని, ముఖ్యంగా ఉదయం సాయంత్రం పీక్ అవర్స్‌లో ప్రత్యేక సేవలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భద్రత దృష్టిలో పెట్టుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ



ప్రజాభూమిప్రతినిధి - నగరి నిస్థానిక ఓం శక్తి ఆలయం వారు నూతనంగా సిద్ధం చేసిన 2026 సంవత్సరపు క్యాలండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీ ప్రభాకర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్లను ఆవిష్కరించి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ బాలచందర్, జేఈ ఉమాపతి, నియోజకవర్గ కాపు సంఘ అధ్యక్షులు బాబు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం లక్ష్మీపురం సర్కిల్ ఫ్లై వోవర్ పై మహిళ మృతి



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుపతి నగరంలోని లక్ష్మీపురం సర్కిల్ ఫ్లై వోవర్ పై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఫ్లై వోవర్ పై వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.నిప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాల పై దర్యాప్తు కొనసాగిస్తున్నారు...

## నందమూరి అభిమానులను అవమానించడమే లక్ష్యమా..? టీడీపీ బీసీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

గత పాలకుల వాసనను నరనరాన జీర్ణించుకొని ఇంకా నందమూరి, నారా వ్యతిరేక ప్రవర్తనతో కొందరు అధికారులు నందమూరి అభిమానులను అవమానించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు ఆరోపించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు ప్రముఖులు విచ్చేసే సమాచారాన్ని ధర్మకర్తలకు తెలియజేయడంలో ఆలయ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతున్నారని సోమవారం నందమూరి ఆడ పడుచు వసుంధర శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసిన సమాచారం తెలియకపోవడం పై తెలుగుదేశం పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు తీవ్రమైన ఆవేదనను వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసే నందమూరి, నారా కుటుంబీకుల సమాచారాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు, ఎన్డీయే కూటమి నాయకులకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని రెండు చేతులు జోడించి వేడుకుంటున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి పద్దెనిమిది నెలలు గడిచినా.. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొందరు అధికారులు ఒంటెద్దు పోకడలతో ఎన్డీయే కూటమి నాయకులు ప్రజాహిత సమస్యలను పరిష్కరించమని ప్రాధేయపడినా బేఖాతరు చేయడం జరుగుతున్నదని త్వరలోనే స్థానిక శాసన సభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి ఇటువంటి సమస్యలను తీసుకెళ్ళి తమ ఆత్మ గౌరవం కాపాడుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల.భాస్కర్, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు...

## రైతుల స్టార్టర్ల చోరీ చాలా దారుణం

### -గాలి.మురళినాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలోని పెద్ద సింగమాల, చిన్న సింగమాల గుర్రపు నాయుడు కండ్రిగ హరిజనవాడ రైతులకు గిట్టు బాటు ధర లేక మూలిగే నక్క పైన తాటిపండు పడ్డ చందానా మాఫియా, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా లాగా స్టార్టర్లు మాఫియా కూడా తయారవ్వడం రైతులు జీర్ణించుకోలేక లబోదిబో మంటూ వ్యవసాయం చేస్తున్నటువంటి కౌలు రైతులు లభో దిభో మంటూ తమ గోడు గాలి మురళి నాయుడుకు విన్నవించారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి విన్నవిస్తానని తాను ఒక రైతునేనని ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి కూడా ఒక రైతేనని అతనికి కూడా కష్టాలు తెలుసునని ఆయన దృష్టికి తీసుకొని వెళ్లి పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని కోరారు. ఒక్కొక్క స్టార్టర్ కొనాలంటే 6000 ఖర్చు అవుతుందని ఈ కష్టా కాలంలో కొని పెట్టాలనుకొన్న వాటిని కూడా అపరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణతనేరి ఆయకట్టు అధ్యక్షుడు లెక్కల వెంకట ముని నాయుడు, లెక్కల సుధాకర్ నాయుడు, దామోదరం నాయుడు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు...

## టిడిపి నేత జేబీ నివాసానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

తిరుమల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు సోమవారం తిరుపతిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేపీ శ్రీనివాస్ నివాసానికి ఆయన ఆహ్వానం మేరకు విచ్చేశారు. జేబీ శ్రీనివాస్ ఇంటిలో డిప్యూటీ స్పీకర్ కు తేనేటి విందును ఏర్పాటు చేశారు. తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల పై జేబి శ్రీనివాస్ తో సుదీర్ఘంగా రఘు రామకృష్ణ రాజు చర్చించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని జేబీ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కు స్వాగతం పలికిన వారిలో శ్రీతాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్, నైనార్ మహేష్ యాదవ్, రాఘవ రఘురాం ఎస్వీఎం శ్రీధర్ కాలేషా, ఎయిర్ టెల్ విజయ్, జేబీ యువసేన నాయకులు పాల్గొన్నారు...



# న్యూ ఇయర్ వేడుకల పై ఆంక్షలు ..

# పెళ్లకూరు వాసులకు ఎస్సై కె.నాగరాజు హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి - పెళ్లకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల ప్రజలు,యువత ఆనందోత్సాహాల మధ్య కొత్త ఏడాది 2026కి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నూతన సంవత్సర ఉత్సవాలు జరుపుకునేందుకు సమయాత్తం అవుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పోలీసు శాఖ తెలిపిన నిబంధనలు పాటించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పెళ్లకూరు ఎస్సై కె.నాగరాజు తెలిపారు. న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ తప్పనిసరని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. తిరుపతి జిల్లా అంతటా 30-పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించి తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నినూతన సంవత్సర వేడుకలు నిర్వహించే వారు రాత్రి 10 గంటల తర్వాత మ్యూజిక్ సిస్టమ్ వాడరాదని తెలిపారు. రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో..ముఖ్యమైన జంక్షన్లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మేగజైన్స్, హోర్డింగ్‌ల్లో అశ్లీలత కల పోస్టర్లు, ప్రకటనలు నిషేధం. వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు అనుమతించబడవని స్పష్టం చేశారు. ఔట్, డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, పటాకులు కాల్చడానికీ అనుమతి నిరాకరిస్తామన్నారు. మహిళల పై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందన్నారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాలని స్పష్టం చేశారు. మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాల పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మోటార్ బైక్‌ల సైలెన్సర్ తీసివేసి అధిక శబ్ధం వచ్చేలా రోడ్ల పై ప్రయాణించరాదన్నారు. మద్యం సేవించి రోడ్ల పై ప్రయాణించరాదని, వాహనాలపై అధిక వేగంతో.. ప్రమాదకర డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. కట్టుదిట్టంగా డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రుల పై చర్యలు తీసుకుంటామన్నారు. బైక్ రేసర్లపై నిఘా ఉంటుందని చెప్పారు. ఆకతాయిలు, మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ల పై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు, డిజిటల్ కెమెరాల వినియోగిస్తామన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు. పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం ముమ్మరంగా పెట్రోలింగ్ ఉంటుందన్నారు. పెట్రోలింగ్ కోసం ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామన్నారు. తల్లిదండ్రులు, వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ నిబంధనలు పాటిస్తూ అందరూ నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ముందుగా పెళ్లకూరు మండల ప్రజలకు ఎస్సై కె.నాగరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు...

## శ్రీ చైతన్య పాఠశాల నందు హ్యాపీ క్లబ్ కార్యక్రమం





ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం రాజా వీధిలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల నందు ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో హ్యాపీ క్లబ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫస్ట్ బ్రాంచ్ శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ జానా పరంధామయ్య, ఇంటర్నేషనల్ శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ పగడాల శ్రీదేవి పాల్గొన్నారు. ముందుగా హ్యాపీ క్లబ్ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులచే పలు రకాల గేమ్స్ మ్యూజిక్ చైర్స్, కోన్ కలెక్టింగ్ రిలే, ఐడెంటి ఫైద చిల్డ్రన్ ఐస్, మూవీ క్విజ్, కోలాటం గేమ్స్ నిర్వహించారు. ఈ గేమ్స్ లో ఇన్ అయినా తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ప్రత్యేకించి ఓ పేరెంట్ ఏసిన డాన్స్ హ్యాపీ క్లబ్ ప్రోగ్రాంకి హైలెట్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఫస్ట్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ జాన పరంధామయ్య మాట్లాడుతూ..నిశ్రీచైతన్య స్కూల్స్ లో హ్యాపీ క్లబ్ అనేది విద్యార్థుల వికాసం కోసం మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని పెంపొందించడం కోసం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమమని విద్యార్థులలో చదువుతో పాటు ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టించడం, సృజనాత్మకతను వెలికితీయడం మరియు సామాజిక నైపుణ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. దీని ద్వారా విద్యార్థులు తమ టీచర్లు మరియు తల్లిదండ్రులతో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతారని తద్వారా వారు పాఠశాలలో మరింత ఉత్సాహంగా గడుపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రశేఖర్, ప్రైమరీ ఇంచార్జ్ దివ్య ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## వైకుంఠ ఏకాదశి, భద్రతా ఏర్పాట్లనినివైకుంఠ ఏకాదశి నేపథ్యంలో

# భద్రతా ఏర్పాట్ల పరిశీలించిన తిరుపతి జిల్లా ఎస్పీ.ఎల్. సుబ్బరాయుడు

### చంద్రగిరి మెట్టు, అప్పలాయగుంట, అలిపిరి పాదాలు ప్రాంతాల్లో బందోబస్తు సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



భక్తుల రద్దీ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ. అన్ని కీలక ప్రాంతాలు కామన్ కమాండ్ కంట్రోల్, సీసీ కెమెరాల అనుసంధానం. టీటీడీ, పోలీస్ సమన్వయంతో భద్రతా చర్యలు. వైకుంఠ ఏకాదశి పర్వదినాల నేపథ్యంలో తిరుపతిలో భద్రతా ఏర్పాట్ల పరిశీలించిన జిల్లా ఎస్పీ, ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్, తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి పర్వదినాలను ఉండనున్న నేపథ్యంలో.. తిరుపతి పురస్కరించుకుని తిరుపతిలో భక్తుల రాకపోకలు అధికంగా జిల్లా ఎస్పి, ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, ఉదయం వివిధ జిల్లా ఎస్పీ, చంద్రగిరి శ్రీవారి మెట్టు, అప్పలాయగుంట, అలిపిరి బందోబస్తు విధులు, రద్దీ నిర్వహణ చర్యలను సమీక్షించారు. సంబంధిత సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఎట్టి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని కీలక ప్రాంతాలను ఈ సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు సిబ్బంది ఎప్పటికప్పుడు విధులు నిర్వర్తించాలని ఎస్పీ, సూచించారు.నిపోలీస్ శాఖ పూర్తి చేపట్టాలని ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాల



ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.బ్ఈ సందర్భంగా పాదాలు తదితర కీలక ప్రాంతాలను సందర్శించి, భక్తుల సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులు అధిక సంఖ్యలో వచ్చిన సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ మరియు పరిస్థితుల్లోనూ భక్తులకు అసౌకర్యం లేదా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తకుండా చూడాలని కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌కు సీసీ కెమెరాల ద్వారా అనుసంధానం చేయడం జరిగిందని అప్రమత్తంగా ఉంటూ..ఏ చిన్న సమాచారం ఉన్నా వెంటనే కమాండ్ కంట్రోల్‌కు తెలియజేస్తూ స్థాయిలో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం జరిగేలా చర్యలు సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అన్ని విభాగాల సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, భక్తుల భద్రత, సౌకర్యాలు, శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ, స్పష్టం చేశారు...

## వర్చువల్ శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన శాసన సభ్యులు దేవ వరప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి-రాజోలు

ది.30.12.2025 తేదీన ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చే కేశనపల్లి హైస్కూల్ నందు జరగనున్న శంకరగుప్తం డ్రెయిన్ వర్చువల్ శంకుస్థాపన ఏర్పాట్లను శాసన సభ్యులు దేవ వరప్రసాద్ సోమవారం పరిశీలించారు. శంకరగుప్తం డ్రెయిన్ కి 20.62 కోట్ల రూపాయల నిధులతో 8 కి.మీ పూడి కతీత పనులకు మరియు 14.5 కి.మీ మేర గట్ల బలోపేత నిర్మాణ పనులకు ఉప ముఖ్య మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ చే వర్చువల్ శంకుస్థాపన జరగనుందని శాసన సభ్యులు తెలిపారు.

## రెవెన్యూ క్లినిక్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి -తాసిల్దారు ఉదయ్



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

రెవెన్యూ క్లినిక్ సదస్సుల వల్ల రైతులకు తక్షణ పరిష్కారం జరుగుతుందని జీలుగుమిల్లి తాసిల్దార్ ఉదయ భాస్కర్ అన్నారు. ఈరోజు ప్రభుత్వం వారి మరియు శ్రీయుత కలెక్టర్ ఏలూరు వారి ఆదేశములు ప్రకారము రెవిన్యూ క్లినిక్ నిర్వహించినట్లు అని చెప్పారు. ఇందులో భాగముగా ఈరోజు 8 దరఖాస్తులు వచ్చినవి వాటిలో 5 అక్కడికక్కడే పరిష్కారం చెసి ఎండర్స్ మెంట్ ఇవ్వటం అడిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, స్థానిక అధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణవారి గూడెం విలేజ్ రెవెన్యూ అధికారి కే రాంబాబు,విఆర్వోలు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు ఇరుముడులతో బయలుదేరిన అయ్యప్ప స్వాములు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి శ్రీ గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం లోని అయ్యప్ప స్వామి సన్నిధిలో సోమవారం ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యండూరు నారసింహ గురుస్వామి నేతృత్వంలో, మండలానికి చెందిన తాడేపల్లి చొప్పరమెట్ల గ్రామంలోని శ్రీ కోదండరామాలయ గురుస్వామి బళ్ళా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాలధారులకు ఇరుముడులు కట్టడం జరిగింది. ముందుగా విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య మరియు అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో, 41 రోజుల దీక్షను కఠోర నియమనిష‘లతో పూర్తి చేసిన మాలధారులు ఇరుముడులు ధరించి శబరిమలలో కొలువైన శ్రీ మణికంఠ స్వామి దర్శనార్థం పయనం అయ్యారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదం స్వీకరించారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగనున్న ఆదివాసి అభ్యర్థులు

### భారత్ ఆదివాసి పార్టీ.



బుట్టాయగూడెం.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారత్ ఆదివాసి పార్టీ తమ అభ్యర్థులను రంగంలోకి దింపనున్నట్లు భారత్ ఆదివాసీ పార్టీ జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్ ప్రకటించారు. బుట్టాయగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భారత్ ఆదివాసి పార్టీ జిల్లా అధ్యక్షుడు తెల్లం రవిప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాని,గత ప్రభుత్వం గాని ఆదివాసీల హక్కులను కాపాడటంలో విఫలం అయ్యాయని ధ్వజమెత్తారు. .2017 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం బోయవాల్మీకిలను ఎస్టి లో కలపడానికి పోటీపడి, అసెంబ్లీలో తీర్మానం చేశాయని అన్నారు. 2020 ఏప్రిల్ 22న సుప్రీంకోర్టులో జి వో -3రద్దు అయినప్పటి నుండి సదరు జి వో కి ప్రత్యామ్నాయంగా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని ఆదివాసి సంఘాలు,ప్రజలు అనేకసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చినా,అనేక ఉద్యమాలు చేసినా ఆదివాసీల గోడు వినిపించుకోలేదని చెప్పారు. .డియస్సీ 2025 నందు జనరల్ నోటిఫికేషన్ ఇచ్చి ఆదివాసీలకు దక్కవలసిన సుమారు 3 వేల పోస్టులను గిరిజనేతర అభ్యర్థులతో భర్తీ చేసిందని తెలిపారు. జిల్లాల పునర్విభజనలో పోలవరం నియోజవర్గంలోని షెడ్యూల్డ్ ప్రాంత మండలాలను మరియు మైదాన ప్రాంతంలో గల ఆదివాసి గ్రామాలను నూతనంగా ఏర్పాటు చేసే రంపచోడవరం జిల్లాలో కలపాలని ఎన్ని ప్రజాపోరాటాలు చేసినా,ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా కనీసం పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలైన 1/70,పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం అమలు చేయడంలో ప్రస్తుత మరియు గత ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అయ్యాయని ధ్వజమెత్తారు . పోలవరం నిర్వాసితులకు కేవలం బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాలలో పునరావాసం కల్పించి,మౌలిక వసతులు మరియు వారి జీవనోపాధిని విస్మరించాయని మండిపడ్డారు .ఆదివాసి హక్కుల సాధనకు ఆదివాసులంతా ఐక్యం కావలసిన ఆవశ్యకత ఉందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బూర్జువా పార్టీలను వీడి జాతి ఉనికి కోసం చేసే పోరాటంలో అందరూ భాగస్వామ్యం రవి ప్రసాద్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెల్లం లక్ష్మణరావు,రవ్వా బసవరాజు, పొడియం కొవ్వాడయ్య,సోదెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాడపల్లి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం

- ఏడు శనివారాల వెంకన్న వైభవం విశ్వవ్యాప్తం : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- కూటమి పాలనలో వాడపల్లి ఆలయ అభివృద్ధి వేగవంతం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.


ఆత్రేయపురం - కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వైభవం త్వరలో విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమల లా అభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్‌తో కలిసి వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందరేగా అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఏపీ బిల్డింగ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘు రామరాజు, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాజోలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, ఆకుల రామకృష్ణ, యువ నాయకులు బండారు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం**

19 మంది సభ్యులతో ఏర్పాటైన వాడపల్లి దేవస్థానం పాలకమండలిలో చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజు, సభ్యులుగా



చలుమూరి రాంబాబు (ఆచంట), గంగవరపు పద్మావతి (ఒంగోలు), కాసా చాముండేశ్వరి (కేతరాజుపల్లి), కొల్లుబోయిన శ్రీనివాసరావు (పెద్దాపురం), పెండెం కుమారి (ర్యాలి), పెంద్యాల భవాని (పాలకొల్లు), సలాది నాగేశ్వరరావు (పెదపళ్ల), సరెళ్ళ సరిత (మోడేకుర్రు), ఏపుగంటి విజయ కుమారి (వాడపల్లి), చింతపల్లి సత్యనారాయణ (మోడుకుర్రు), తమ్మన సాయి ప్రసాద్ (కొత్తపేట), ఎల్లమల్లి చంద్రకుమారి (కొత్తపేట), కొండపల్లి రామచంద్రరావు (తెలంగాణ), శిస్టా సూర్య కుటుంబరావు (ఆత్రేయపురం), దళపర్తి శ్రీలక్ష్మి (కృషా జిల్లాగీపాముర్రు), గోసాల అప్పలనరస (పాయకరావుపేట) నియమితుల య్యారు. ఆలయ ఎక్స్‌ఆఫీసియోగా వాడపల్లి సుందర శేషవతారం, ప్రత్యేక ఆహ్వానితులుగా మసకపల్లి త్రిమూర్తులు (వానపల్లి) వ్యవహరించారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు నూతన పాలకమండలితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ, ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి పరిమితమైన వాడపల్లి పాలకవర్గ నియామకాలు నేడు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించడం ఆలయ వైభవానికి నిదర్శనమన్నారు. పాలకమండలి చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజును నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పిస్తూ వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.




**అభివృద్ధి పనుల ప్రారంభం.**

అనంతరం సెల్ఫీ పాయింట్‌గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్తూపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.80 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్, రూ.20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్, రూ.9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్‌లను ప్రారంభించారు. టెంపుల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా వాడపల్లి ఆలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మంచి పాలకమండలి ఏర్పాటుతో భక్తులకు మరిన్ని సౌకర్యాలు, సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడపల్లి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

-పాల్గొన్న ఎంపీ గంటి హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వెలసిన శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులకు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి, స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పరిశీలించి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా నాయకుడు జీవితానికి ముప్పు వచ్చే వాక్యాలు చెప్పినందుకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.



మా నాయకుడు అనంత సత్య ఉదయ్ భాస్కర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు పై రంపచోడవరం నియోజకవర్గం ప్రస్తుత శాసన సభ్యురాలు (తెలుగుదేశం పార్టీకి చెందినవారు) ఈమె మా నాయకుడిపై విరుద్ధంగా దుర్మార్గంగా అపవాదకర మరియు మా నాయకుడు జీవి తానికి ముప్పు వచ్చే వాక్యాలు చెప్పినందుకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయమని కోరుతూ, స్థానిక పోలీస్ స్టేషన్ లో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం పిర్యాదు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సతిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి, మా నాయకుడు అనంత ఉదయ భాస్కర్, శాసన మండలి సభ్యులు పై అత్యంత దుర్మార్గముగా, ఆగ్రహంతో, ఆవేశంతో ఉద్వేగ భరితంగా, ఉద్దేశ్య పూర్వకంగా ఈ ప్రెస్ మీట్ అత్యంత ఘోరమైన మాటలు ఉపయోగించారని అన్నారు. ఆ ప్రెస్ మీట్ సంబంధిత అన్ని ఎలక్ట్రానిక్, డిజిటల్ సాక్షాలను (టి వి ఫుటేజ్ సోషల్ మీడియా కంటెంట్) సేకరించి పరిశీలించాలని, మా నాయకుడికి అవసరమైన రక్షణ కల్పించమని, ఆమెపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, దర్యాప్తులో మీకు (పోలీసు వారికి) సహకరించడానికి, అవసరమైన సాక్ష్యాలను సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు చిక్కాల బాలకృష్ణ, చీమల కాంతారావు, బొడ్డు సత్యనారాయణ, మోడెం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4 చలో వైజాగ్ బహిరంగ సభ జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా కార్యదర్శి సాయికిరణ్ పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

జనవరి 4న సిఐటియు జాతీయ మహాసభల సందరేగా విశాఖపట్నంలో జరిగే భారీ బహిరంగ సభ ప్రదర్శనను కార్మికులంతా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రం సాయికిరణ్ పిలుపునిచ్చారు సోమవారం నాడు మహాసభలు జయప్రదం కోరుతూ కుక్కునూరు జిసిసి కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు ఈ సందరేగా సాయికిరణ్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా విశాఖపట్నం నగరంలో 18వ సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయి అని అన్నారు మూడేళ్లగా కార్మికులకు వ్యతిరేక విధానాలపై సమస్యలపై చర్చించి నూతన ప్రణాళికలు సిద్ధం చేయడం కోసం మహాసభలు జరుగుతున్నాయని అన్నారు దేశం నలుమూలల నుండి ఈ మహాసభకు ప్రతినిధులుగా హాజరుకానున్నారు అని మహాసభ చివరి రోజు జనవరి 4వ తేదీన ఆర్టీసీ ద్వారకా బస్టాండ్ నుండి ఆర్కే బీచ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆర్కే బీచ్ లో లక్ష మంది కార్మికులతో సిఐటియు జాతీయ అధ్యక్షులు హేమలత అధ్యక్షతన జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్సేన్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం ఏ గఫూర్ రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఆర్ వి నరసింహారావు తదితరులు పాల్గొని మహాసభలో తీసుకున్న నిరయాలు కార్మికులందరికీ తెలియజేయడం జరుగుతుందని అన్నారు ఈ ప్రదర్శన బహిరంగ సభకు కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాయికిరణ్ పిలుపునిచ్చారు ఈ ప్రదర్శన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు సిఐటియు మండల కో కన్వీనర్ కే నాగలక్ష్మి నాయకులు బి సుజాత కే బాపనమ్మ అన్నపూర్ణ కమల నాగలక్ష్మి దుర్గమ్మ అర్థ నాగమణి శ్రావణి పద్మ మంగా పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ సదస్సులతో ప్రజలకు మరింత దగ్గరగా అధికారులు అవుతారు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

రెవెన్యూ క్లినిక్ సదస్సుల వల్ల ప్రజలకు మరింత దగ్గరవుతామని మండల తాసిల్దార్ విలీజ అన్నారు. ఈరోజు తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దారు వారి అధ్యక్షతన గ్రామ రెవెన్యూ అధికారులతో వారంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమీక్ష నందు ఈ క్రింది తెలిపిన విషయములపై తగిన సమయములో చర్య తీసుకొనవలసినదిగా ఆదేశించమని చెప్పారు. మీసేవ దరఖాస్తులు మరియు 22ఏ కేసులు, మ్యుటేషన్లు, పీజీర్స్ పిటిషన్లు గురించి. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు రీ సర్వే చేసిన గ్రామాలలో గతములో రాజకీయ పార్టీల లోగోలు మరియు పేర్లుతో ముద్రించబడి పంపిణీ కాబడిన పట్టాదారు పాసుపుస్తకములను రైతుల నుండి తీసుకొని వాటి స్థానములో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం లతో కొత్తగా ముద్రించబడిన పట్టాదారు పాసుపుస్తకమూలను జనవరి రెండో తారీకు నుండి తొమ్మిదో తారీఖు వరకు సభలు నిర్వహిస్తామని ఇప్పుడు పాస్ పుస్తకం చేస్తామని చెప్పారు. రీ సర్వే 4త్ ఫేస్ లో భాగంగా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో రీ సర్వే ప్రక్రియ మొదలు కానున్నది. అందునిమిత్తం తడికలపూడి గ్రామ పంచాయతీ నందు ఈనెల 30వ తేదీన గ్రామ సభ నిర్వహించవలసినదిగా ఆదేశించమన్నారు . ఈ కార్యక్రమంలో మండలంలోని రెవెన్యూ అధికారులు అందరూ పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సక్రమంగా ఉండాలి - పోలీస్ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్‌లు మండలంలోని వివిధ దేవాలయాల కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో తోపులాటలు జరగకుండా పటిష్ట క్యూలైన్లు, వృద్ధులు-మహిళలు-పిల్లలకు ప్రత్యేక సౌకర్యాలు, తాగునీటి వసతులు కల్పించాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో నిరంతర నిఘా ఉంచి, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీస్ శాఖ-దేవాలయ సిబ్బంది సమన్వయంతో భక్తులకు ప్రశాంతంగా ఉత్తర ద్వార దర్శనం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణస్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ భక్తులు క్రమశిక్షణతో సహకరిస్తే దర్శనం ప్రశాంతంగా సజావుగా కొనసాగుతుందని తెలిపారు. ఈ పర్యవేక్షణలో ఆగిరిపల్లి పోలీస్ సిబ్బంది, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1 కోటి పరిహారం అందజేసిన సీఎం

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ పిచ్చేశ్వర రావు కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రూ.1 కోటి పరిహార చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం–స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య 2025 మార్చిలో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం అమలులో ఉన్న ఎస్‌బీఐ బీమా పథకం కింద ఈ పరిహారం మంజూరైంది. ఒప్పందం తర్వాత ఈ పథకం ద్వారా పరిహారం అందజేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి కారుణ్య



నియామకం కల్పిస్తామని తెలిపారు. ఎక్సైజ్ శాఖను ప్రభుత్వం ఏర్పడిన తక్కువ సమయంలోనే పునఃవ్యవస్థీకరించి, సమర్థంగా ముందుకు నడిపించినందుకు ముఖ్యమంత్రికి ఎక్సైజ్ అధికారులు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. శాఖ అభివృద్ధికి సహకరించిన ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రకు, ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాలను అభినందించారు. ఎక్సైజ్ శాఖ అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అందరూ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ఎస్‌బీఐ ఎస్ జి ఎస్ పి సాలరీ ఖాతా ద్వారా ఇలాంటి విలువైన బీమా ప్రయోజనాలు కల్పించడం అభినందనీయమని ఉద్యోగ సంఘం నేతలు తెలిపారు. ఈ పథకం ద్వారా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక భద్రత కలగడం ఎంతో ఉపశమనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మతో పాటు ఎక్సైజ్ అధికారుల సంఘం నాయకులు బి. నరసింహులు, కె. కామేశ్వర రావు, ప్రభాకర్ రావు, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి రాత్రి పోలీసు ఆంక్షలు పాటించాలి

-ప్రతి సర్కిల్ లో చెక్ పోస్టు -నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు -పట్టణ, రూరల్ సిఐలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

డిసెంబర్ 31 రాత్రి పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా ప్రజలు పోలీసుల ఆంక్షలు పాటించాలని పట్టణ, రూరల్ సిఐలు సూచించారు. ముందుగా పట్టణ సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, రూరల్ సిఐ జనార్దన్ లు ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాలపై సోమవారం పట్టణంలోని వన్ టౌన్ స్టేషన్ లో సిఐలు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. 31వ తేదీ రాత్రి హిందూపురం పట్టణంతో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండల కేంద్రాలలో విధించిన అంక్షలను వివరిస్తూ జాతీయ రహదారులు, మిగతా రహదారులు, బహిరంగ స్థలాలలో వేడుకలు అనుమతించబడవని తెలిపారు. టపాసులు కాల్చడం నిషేధమన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడప రాదని, విచక్షణ రహితంగా, స్పీడ్ గా బైక్, కారు, ఇతర వాహనాలు నడిపి ప్రాణాలకు ముప్పు తెచ్చుకో వద్దని యువతకు సూచించారు. అలాంటి రైడర్స్ పై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం దుకాణాలను, రెస్టారెంట్లు బార్ లను నిర్ణీత సమయంలో మూసివేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా హిందూపురం పట్టణంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు చేపట్టనున్న ట్టు తెలిపారు. దీంతో పాటు ప్రతి సర్కిల్ లో చెక్ పోస్టును ఏర్పాటు చేసి క్షుణ్ణంగా పరిశీలన చేస్తామన్నారు. రోడ్లపై యువత మద్యం సేవిస్తూ, వీధుల్లో నడుస్తూ, బైక్ లపై తిరుగుతూ ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడడం, కామెంట్ చేయరాదన్నారు.

ముఖ్యంగా మహిళలు, బాలికలపై కామెంట్, టీజింగ్ లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్నేహపూర్వక వాతావరణంలో సన్నిహితులతో, కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. నిబంధనలకు లోబడి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని, 31వ తేదీ రాత్రి నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఎక్కువ శబ్దాలు వచ్చే డీజే సౌండ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, డ్రంకన్ డ్రైవ్ పై పక్కాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ద్విచక్రవాహనాల సైలెన్సర్ లు తీసి, విన్యాసాలు చేస్తూ అధిక శబ్దాలతో వాహనాలు నడిపితే అలాంటి వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజా శాంతికి విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. నూతన సంవత్సర వేడుకలు ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటి లాగే అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి 10 గం. తరువాత పోలీసులు వాహనాల తనిఖీలు ఉంటాయని, అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. నిబంధనలను ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోతున్నారు

**అభివృద్ధి, సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం**

**ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం**

**ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి**



ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని, కమిటీల తోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం జగన్ క్యాంప్ కార్యాలయంలోప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగ లకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు.

జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నారు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నా రు. జరగబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సన్నిద్ధ మై ఉండాలన్నారు. కూటమి కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## టిడిపి నుంచి వైసీపీలో చేరిన కార్యకర్తలను అభినందించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత ఉంటుందని కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. నాలుగు రోజుల క్రితం పులివెందుల పట్టణంలోని బేతేలు చర్చి సమీపంలో ఉన్న టిడిపి కార్యకర్తలు సుమారు 20 కుటుంబాలు మున్సిప ల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీలో నుంచి వైఎస్ఆ ర్సిపి పార్టీలో చేరారు దీంతో వైఎస్ మనోహర్ రెడ్డి వారికి వైఎస్ఆర్ పార్టీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భాకరాపురంలోని జగన్ క్యాంప్ కార్యాల యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిశారు ఈ సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినా ష్ రెడ్డి అధికార పార్టీలో నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇరవై కుటుంబాల కార్యకర్త లను ఆయన అభినందించారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పనిసరిగా మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే జగన్ అన్న రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న ఇప్పటికీ ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. టిడిపి నాయకులు మాత్రం అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటు న్నారన్నారు వారు చేసిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు రాబోయే రోజుల్లో ప్రజలే వారికి గట్టి బుద్ధి చెబుతారన్నారు.



## మోడీ పాలనలో 2025 విఫల సంవత్సరం కావడం శోచనీయం

**- కనీసం 2026 సంవత్సరమైనా సఫల సంవత్సరం కావాలని ఆశిద్దాం**

**- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్.తులసి రెడ్డి**

ప్రజాభూమి, కడప సిటీ:

నరేంద్ర మోడీ పాలనలో 2025 సంవత్సరం విఫల సంవత్సరముగా తయారు కావడం దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2025వ సంవత్సరంలో కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక విధాలుగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు.

**రూపాయి పతనం...**గతంలో ఎన్నడూ లేని విధంగా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ అదః పాతాళానికి పడిపోయింది. ఒక డాలర్ విలువ రూ 91.04. దీనివలన భారతీయ విద్యార్థులకు విదేశీ విద్య భారమైంది.భారత్ దిగుమతులపై ఆర్థిక భారం పడింది.

**బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు...**పొరుగు దేశం, మిత్ర దేశం అయినటువంటి బంగ్లాదేశ్లో మోడీ పాలనలో అక్కడ ఉన్న హిందువులపై దాడులు జరగడం, వారు అభద్రతాభావం లో ఉండిపోవడం దురదృష్టకరం.

**ఢిల్లీ కాలుష్యం...**దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం కారణంగా నివాసయోగ్యం కాని స్థితికి చేరుకోవడం సిగ్గుచేటు.

**అప్పుల భారత్ ...**1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాల లో పండిట్ నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు 12 మంది ప్రధాను ల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పులు 40 లక్షల కోట్లు కాగా, 11 సంవత్సరాల లో మోడీ ప్రభుత్వం చేసిన అదనపు 140 లక్షల కోట్ల రూపాయలు కావడం గర్హనీయం.

**తలసరి ఆదాయం...**ఇంటర్నేషనల్ మానిటరీ పండు ప్రకారం 2025లో భారతదేశపు తలసరి ఆదాయం 2008 డాలర్లు.ప్రపంచ దేశాలలో మనది 144వ ర్యాంకు.సంతోష సూచిక లో మనది 144 వ ర్యాంక్. ఆకలి సూచిక లో మనది 116 వ ర్యాంకు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న గవాయి మీద ఒక అడ్వకేట్ బూట్ విసర్గం సిగ్గుచేటు. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రాజీనామా చేయగా ఆయనకు కనీసం వీడ్కోలు కూడా పలకలేదు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించి జాతిపితను అవమానించడం జరిగింది . జాతిపితను అవమానించడం అంటే జాతిని అవమానించడమే. రైతుల పరిస్థితి గతంలో ఎన్నడు లేని విధంగా 2025లో దయనీయంగా మారింది.ఏ పంటకు గిట్టుబాటు ధర లభించలేదు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడ్డారు. భద్రతా వైఫల్యం కారణంగా జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడులు జరిగాయి.26 మంది చంపబడ్డారు.అక్కడ కనీసం ఒక హోంగార్డు కానీ,కానిస్టేబుల్ కానీ ఉండి ఉంటే ఉగ్రవాదుల దాడులు జరిగి ఉండేవి కావు. ఆపరేషన్ సింధూరు అవసరం వచ్చేది కాదు 2025లో ఆంధ్రప్రదేశ్ కు తీరని అన్యాయం జరిగింది.సంజీవని ఇలాంటి ప్రత్యేక హోదా రాలేదు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా స్పెషల్ డెవలప్మెంట్ ప్యాకేజీ రాలేదు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాలేదు. దుగ్గరాజుపట్నం మేజర్ ఓడరేవు నిర్మించబడలేదు. రాజధాని కి నిధులు రాలేదు. పోలవరం నత్త నడక సాగుతోంది. డబుల్ ఇంజన్ ట్రబుల్ ఇంజన్ అయింది.కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిననిధులు తగ్గిపోయాయి.ఈ విధంగా ఏ కోణంలో చూసిన 2025 వ సంవత్సరం మోడీ పాలనలో విఫల సంవత్సరంగా తయారైంది. కనీసం 2026 నూతన సంవత్సరమైనా సఫల సంవత్సరం కావాలని ఆశిద్దామని తులసి రెడ్డి అన్నారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, నాగరాజు, ఐచర్ రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల అక్రమాలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన సుధీర్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 573లో 9.98 సెంట్ల భూమి తమ కుటుంబానికి ఉంది. తమ పెదనాన్న గారు వారి అవసరాలకోసం 4.9 సెంట్ల భూమిని కొందరు నాగులబ్బ కుమారులు (వెంకటరమణ, జనార్ధన, చంద్రశేఖర, మరొకరికి విక్రయించారు. అయితే వారు తమకు ఇచ్చినవి కాకుండా 1.60 సెంట్లు తమ భూమిని ఆక్రమించారు. తాము తహసీల్దార్ ద్వారా సర్వే చేయించగా 1.60 సెంట్ల అదనపు భూమి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అయినప్పటికీ వారు భూమిని ఇవ్వడంలో నిరాకరిస్తున్నారు. ఈ వ్యక్తులు వైసీపీ పార్టీ నాయకులు కావడం వలన గత 5 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. విశాఖపట్నంకు చెందిన చంద్రశేఖర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. శ్రీకాకుళం జిల్లా పొన్నం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 121–4లోని జిరాయితీ మెట్టు భూమిపై కోర్టు తీర్పు మేరకు 10-09-2023న రిజిస్ట్రేషన్ జరిగి, రెవిన్యూ రికార్డులు తమ పేరున ఉన్నాయి. అయినప్పటికీ భూమికి సంబంధం లేని గంటా ఉపేంద్ర, అతని అనుచరులైన వైసీపీ నేతలు నీలంశెట్టి రామకృష్ణ (సర్పంచ్), రావాడ మోహన రావు (ఎంపీటీసీ) అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని అక్రమ కబ్జా ప్రయత్నాలను నిలిపివేసి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు.అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లె మండలం కోసువారిపల్లి గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డి, యం. మురళి మోహన్ రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని సర్వే నెం. 436, 436/హెచ్ (1.46 ఎకరాలు) ప్రభుత్వ గయాలు భూమి, ఇది తరతరాలుగా గ్రామస్తుల అవసరాలకు ఉపయోగపడుతోంది. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నేత పూస గౌరిశంకర్ రెడ్డి ఈ భూమిని అక్రమంగా తన ఖాతాలో ఎక్కించుకుని భూమి తనదేనంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నాడు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరాడు.కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన కురువ శివరాముడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ... తమకు వారసత్వంగా సంక్రమించిన పొలాన్ని తమ చిన్నాన మోసపూరితంగా తండ్రితో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ వివాదంపై తాము నలుగురు అన్నదమ్ములు ఆదోని సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో విభాగాల కేసు (O.S.No.77/2022) దాఖలు చేయగా కేసు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. ఈ సందర్భంలో ఆదోని మండలం ఇస్వి గ్రామానికి చెందిన వైసీపీ నేత ఎస్. సురేందర్ రెడ్డి కోర్టు డాక్యుమెంట్లు అవసరమని చెప్పి 15-11-2022న మోసపూరితంగా ఎమ్మిగనూరుకు పిలిపించి, బనవాసి అడవుల్లో ఖాళీ అగ్రిమెంట్ పేపర్లపై సంతకాలు చేయించుకొని ఫోటోలు తీసుకున్నాడు. అనంతరం ఆ పత్రాలు తిరిగి ఇవ్వమని అడిగితే ఆస్తి దక్కదని, ప్రాణహాని చేస్తానని బెదిరించాడు. పెద్ద రాజకీయ నాయకుల పరిచయాలు ఉన్నాయని చెప్పి భయపెట్టి తమ ఆస్తిని కబ్జా చేయాలనే దురుద్దేశంతో ఈ కుట్ర చేశాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని, సంబంధిత వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన దుర్గ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మైలవరం మండలం చంద్రగూడెం గ్రామం హారిన్య గార్డెన్స్–1 వెంచర్‌లోని ప్లాటు నెం.3 (ఎ.0–11 సెంట్లు)ను దస్తావేజు నెం.7032/2022, తేది 08-12-2022 ద్వారా శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి. నాగేష్ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే రిజిస్ట్రేషన్ జరిగి మూడు సంవత్సరాలు గడిచినా భూమిని తనకు అప్పగించకపోవడంతో పాటు, మల్లె సాగు చేసి వస్తున్న ఆదాయాన్ని వారే అనుభవిస్తున్నారు. తరువాత విచారణలో అదే భూమిని మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన న్యాయం జరగలేదు. శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి. నాగేష్, వారి పార్టనర్లు తమని మోసం చేశారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన మేరీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..7వ డివిజన్ పరిధిలోని స్థిర ఆస్తిలో ఆరుగురు అన్నదమ్ములకు చట్టబద్ధంగా వాటాలు ఉండగా ప్రతి ఒక్కరికి 18 1/2 గజాల భూమి వాటాగా వచ్చింది. అయితే తమ పెద్దమ్మ వారు వైసీపీ కార్యకర్తలు పరస కృష్ణకు డబ్బులు ఇచ్చి, తమ వాటా భూమిలో అక్రమంగా పునాదులు తవ్వుతూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. విషయం ప్రశ్నించగా "మీకు దిక్కు ఉన్న చోటు చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కావు నా వారిపై చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణాలను నిలిపివేసి తమ భూమిని అప్పగించి న్యాయం చేయాలని కోరారు.అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి మండలం కాసులారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 143/1లో మొత్తం 2.97 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిలో జగనన్న కాలనీ కోసం ప్రభుత్వం కొంత భాగం కొనుగో లు చేసినప్పటికీ ఆ భూమి ఇళ్ల నిర్మాణానికి అనుకూలం కానిది కావడంతో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు.ఈ నేపథ్యంలో 800 కుటుంబాలు తీవ్ర నివాస సమస్యను ఎదుర్కొంటున్నాయి. కావున జగనన్న కాలనీకి నిరుపయోగంగా ఉన్న ఈ భూమికి ప్రత్యామ్నా యంగా అనుకూలమైన స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని కోరాడు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి చెందిన హనుమంతరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 79లో తమ కుటుంబానికి గత 100 సంవత్సరాలుగా చెందిన భూమి డాక్యుమెంట్ నెం.1562/1926, విస్తీర్ణం 2.60 ఎకరాలు ఉంది. మేకల వాగు అభివృద్ధి కోసం 1986 భూసేకరణ నెం.7/96 (31-03-1996) ప్రకారం 4 సెంట్లు మాత్రమే సేకరించగా మిగిలిన 2.56 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు తప్పుగా 22-A నిషేధిత జాబితాలో చేర్చి వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించారు. ఈ తప్పిదం వల్ల తన భూమిని కోల్పోయాను. పలుమార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దారులను కలిసి అర్జీలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

## తాళ్లపూడి మండల ఆర్యవైశ్యంగా అధ్యక్షునిగా అప్పన రాజా



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండల ఆర్య వైశ్య అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ అప్పన రాజా ను ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు సింహాద్రి జనార్ధన్ రావు, తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు గోకవరపు బాబులు సంయుక్తన్గా ప్రకటించారు. ఇటీవల కాలంలో పదవీ కాలం పూర్తి అయిన నేపథ్యం లోను ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీలు కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బాబులు ఇంట్లో జరిగిన సమావేశం లో కమిటీని ప్రకటించారు. ఇటీవల తాళ్లపూడి గ్రామ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా యాండపల్లి శేఖర్ కార్యవర్గం నియమించగా, తాజాగా తాళ్లపూడి మండల ఆర్య వైశ్య సంఘ నియామకం పై జనార్ధన్ రావు దృష్టి పెట్టారు. ప్రతి గ్రామం లో సమర్ధత, ఇష్టత ఉన్న వారిని కమిటీ లో చేర్చి నూతన కమిటీ ఎన్నిక చేసినట్లు జనార్ధన్ తెలిపారు. తాళ్లపూడి మండల ఆర్య వైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ రావు సూచనలతో,అధ్యక్షులు గా అప్పన రాజా,ఉపాధ్యక్షులు గా కొండూరి ప్రసాద్, మండా శ్రీనివాస రావు, కొత్త చినబాబు కార్యదర్శి గా గోకవరపు మాణిక్యం సహా కార్య దర్శులు గా కొత్త నాని,కోశాధికారి గా కొల్లేపర అయ్యప్ప మరికొంత మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నిక అయ్యారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన నూతన కమిటీ లో తమకు ప్రాతి నిధ్యం కల్పించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సమావేశం లో రైస్మిల్లర్లు జిల్లా సంఘ సహ కార్యదర్శి కొండూరి సుధాకర్, గోకవరపు సూరిబాబు, కొండూరు ప్రసాద్, అప్పన చంద్ర గుప్తా, గోకవరపు మాణిక్యం, తదితరులు పాల్గోన్నారు.

## ఏలేశ్వరం న్యాయవాది బాధ జాన్ బాబు ఆకస్మిక మృతి

-ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ సంతాపం.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం కి చెందిన న్యాయవాది బాధా జాన్ బాబు (45) మృతికి ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ సోమవారం సంతాపం తెలిపారు. ఏలేశ్వరం లో నివాసం ఉంటూన్నా న్యాయవాది బాధ జానుబాబు సోమవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా శ్వాసకోసవ్యాధితో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్తో పాటు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు జాన్ బాబు ఇంటికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాన్ బాబు ప్రతిభ గల న్యాయవాదే కాక మృదుస్వభావి అని కొనియాడారు. ఆయన వెంట ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొల్లా వీర్రాజు అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు పూర్వపు అధ్యక్షులు చలంకూరి రామకృష్ణ బొగతా శివ న్యాయవాదులు పిల్లి బలరాముడు కాళీ ప్రసాదరావు బొంగుళూరి మధుబాబు పలివెల నాగేంద్ర పలువురు న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ త్రో బాల్ పోటీలో ప్రక్కిలంక కుర్రోడు




ప్రజా భూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రక్కిలంక కుర్రోడు ప్రేముల ఫణిభూషణ్ (19) 47 వ జాతీయ త్రో బాల్ ఛాంపియన్ 2025 పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నాడు. 12 వ నెంబరు జెర్సీ ధరించి ఆటలో క్రీడాకారునిగా పాల్గొంటున్నాడు. తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామానికి చెందిన ప్రేముల రమేష్ శ్రీమతి అబీదాదంపతుల కుమారుడు ఫణిభూషణ్ సామాన్య దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి. తాళ్లపూడి పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదివాడు. గుంటూరు ఏ.పి.ఆర్.డి.సి.కాలేజీలో బీఎస్సీ కోర్సు చదువుతున్నాడు . క్రీడలపై ఆసక్తితో త్రో బాల్ క్రీడలో నైపుణ్యం సాధించి నేషనల్ ఛాంపియన్ పోటీల్లో పాల్గొనే అదృష్టాన్ని దక్కించుకున్నాడు. కోచ్ టి.ఎస్.ఎన్ కుమార్ మంచి శిక్షణ ఇస్తున్నట్టు ఫణిభూషణ్ తెలిపారు. డిసెంబర్ 31న జరిగే ఫైనల్ పోటీల్లో అర్హత పొందడానికి జరిగే లీగ్ మ్యాచుల్లో ఆడుతున్న ఫణి భూషణ్ విజయం సాధించాలని మండలంలోని క్రీడాభిమానులు కోరుకుంటూ శుభాకాంక్షలు అందిస్తున్నారు. స్వయంగా అభినందించి ప్రోత్సహించాలనుకునేవారు 9390153146 నెంబరుద్వారా తెలియజేయవచ్చు

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన అమలాపురం టీడీపీ నేతలు.

ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమి తులైన గుత్తులసాయి, గంధం పల్లంరాజు తదితరులు సోమవారం అమరావతిలోని సీఎం కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నేతలు ముఖ్యమంత్రి తో అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, తాడి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సుందర సీతారామ చంద్రస్వామి వారి తెప్పోత్సవం







ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

రెండో భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని పురాతన పుణ్యక్షేత్రమైన, శ్రీరామగిరి గ్రామం వద్ద, శబరీ గోదావరి సంఘము తీరములో వెలసియున్న సుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయం వద్ద, ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిపై మేళ తాళాలతో, భక్తుల రామనామ స్మరణలతో, కోలాటాలతో, ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు వేదమంత్రోచ్ఛారణలతో భక్తుల రామనామస్మరణలతో కొండపై నుంచి గోదావరి నది ఒడ్డు వరకు శ్రీరామ్ గిరి పురవీధుల్లో ఊరేగింపుగా స్వామి వారిని తీసుకొని వచ్చి తెప్పోత్సవం కు సిద్ధం చేసిన లాంచీలో ఉంచి తెప్పోత్సవం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. శ్రీ సుందర సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఉత్సవాలు సందర్భంగా తొమ్మిది రోజుల పాటు భక్తులకు స్వామి వారు ప్రతి రోజూ వేరువేరు అవతారాలలో దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు, గ్రామంలోను, గోదావరి నది రేవు వద్ద పరిసరాలను శుభ్రం చేయించారు. సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు గోదావరి నదిలో స్వామి వారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహాలను పుష్పాలతో అలంకరించి, లాంచిని రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి, స్వామివారిని తెప్పలపై ఉంచి నదిలో విహరింపచేసారు.

ఈ దృశ్యం భక్తుల మనసులను ఆకట్టుకుంటుంది, భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. స్థానిక పోలీసులు ఈ తెప్పోత్సవం కార్యక్రమానికి బందోబస్తు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రతా ఏర్పాట్లను పటిష్ఠం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పెందుర్తి సుదర్శన్ రావు, నాళ్లారపు సత్యనారాయణ, కోట్ల రామ్మోహన్ రెడ్డి, ఆలయ ధికారులు సాయిబాబు, కూటమి నాయకులు గ్రామస్తులు ఆత్మకూరు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పృహ కోల్పోయిన గుర్తు తెలియని మహిళ వైద్యం అందిస్తూ ఉండగా మృతి..

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని చూచిరేవుల గ్రామంలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని ప్రతిరోజూ భిక్షాటన చేసుకునే ఆమె స్థానిక కాటా జనార్ధన్ రావు ఇంటి ముందు ఉన్న చెట్టు కింద గృహ కోల్పోయి ఉండటం చూసిన అక్కడివారు సర్పంచ్ సెక్రటరీ కి సమాచారం అందించడంతో వారు ఆమెను పరిస్థితిని గమనించి పోలీస్ వారికి సమాచారం అందించారు పోలీస్ వారు అక్కడికి చేరుకొని ఆమెను వెనువెంటనే 108 సహాయంతో కోతులు గుట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తూ ఉండగా ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు మృతురాలి వయసు సుమారు 56 నుంచి 60 సంవత్సరాలు ఉండవచ్చునని ఎవరికైనా ఏమైనా తెలిసి ఉంటే మృతదేహాన్ని గుర్తించి సమాచారం అందించాలని అలాగే వారి బంధువులు ఉంటే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తీసుకు వెళ్ళవలసిందిగా ఎస్ఐ బొడ్డు రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసు వారు మృతదేహం ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్టు వారు తెలియజేశారు.

## ఉత్తమ కార్యకర్తగా అవార్డు అందుకున్న రాము..

పార్టీ ఎవరిని మర్చిపోదు ఎమ్మెల్యే..




ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం..

మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి డాష్ బోర్డు నుంచి ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న బూత్ ఇన్చార్జి హెచ్ రాము ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించిన వారిని పార్టీ గుర్తించి ఎంతో మంచి అవార్డును అందించడం మనకు ఎంతో ఆనందమని ప్రతి ఒక్క కార్యకర్త ఇదే విధంగా పార్టీకి పనిచేయాలని ప్రతి ఒక్కరూ విభేదాలను విడిచి పార్టీ కోసం పార్టీ ఆశయాల కోసం పనిచేసిన వారిని పార్టీ ఎప్పుడూ మర్చిపోదని అవార్డు వచ్చిన వారికి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోటకూరి వెంకన్న,హెచ్ రవి, షఫీ ఉల్లా, మారపాక శీను తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

- మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు
- రెండు మండలాలతో రెవిన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు
- ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందనే వైసీపీ చేసిన విష ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో రామచంద్రపురం, కె గంగవరం మండలాలుతో పాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో వైఎస్ఆర్సిపి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి తెరపడినట్టు అయింది. గత కొంతకాలంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించిన సంగతి విధితమే. తాజాగా క్యాబినెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యధావిధిగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం,( ఆర్డీవో ), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# "ప్రజల సేవలో ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి.

## వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎన్నికల హామీలన్నీ వేగంగా అమలు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్డీయే సర్కార్ సహకారంతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొత్తగా నియమించిన పార్లమెంటరీ స్థాయి అధ్యక్షులతో టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు మేరకు రేపు, ఎల్లుండి ప్రతీ ఒక్క నాయకులు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను నాయకులందరికీ తెలియజేశారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం చేశామన్నారు. సుమారు రూ.10,090 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ప్రయాణ భారం తగ్గించామన్నారు. అలాగే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమా చేసినట్లు పేర్కొన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద రూ.50,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే మత్స కారులు, ఆటో డ్రైవర్లు, నేతన్నల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే డీఎస్సీ, కానిస్టేబులు పోస్టులు భర్తీ చేశామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' తో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం చేస్తున్నామన్నారు. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం చేశామన్నారు. అవకాశాలను భట్టి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తుందని.. అందరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. "ప్రజల సేవలో ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలని సూచించారు. మై టీడీపీ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును తెలుసుకోవాలని పేర్కొన్నారు.

### విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు

టెలి కాన్ఫరెన్స్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియాల్సిన అవసరం నాయకులపై ఉందని అభిప్రాయపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందన్నారు. విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకెళ్తున్నట్లు వివరించారు.

# అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవకులు తరహా విధానం

- రెవెన్యూ సేవలు సులభంగా అందాలి... సర్వేలో తప్పిదాలు దొర్లకూడదు
- మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ-వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ."రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాలయాల్లో సేవలు చేసే వారిని గుర్తించాలి. వారి జాబితాను సిద్ధం చేయాలి.. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రొత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే... కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా చేయాలి.

### ధాన్యం కొనుగోళ్లల్లో ఫిర్యాదులు రాకూడదు

భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి... ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా... పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే-పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోండి. ఎక్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



మంగళవారం 30, డిసెంబర్ 2025

## తాళ్లపూడి మండల ఆర్యవైశ్యంగా అధ్యక్షునిగా అప్పన రాజా



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండల ఆర్య వైశ్య అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ అప్పన రాజా ను ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు సింహాద్రి జనార్ధన్ రావు, తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు గోకవరపు బాబులు సంయుక్తన్గా ప్రకటించారు. ఇటీవల కాలంలో పదవీ కాలం పూర్తి అయిన నేపథ్యం లోను ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీలు కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బాబులు ఇంట్లో జరిగిన సమావేశం లో కమిటీని ప్రకటించారు. ఇటీవల తాళ్లపూడి గ్రామ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా యాండపల్లి శేఖర్ కార్యవర్గం నియమించగా, తాజాగా తాళ్లపూడి మండల ఆర్య వైశ్య సంఘ నియామకం పై జనార్దన్ రావు దృష్టి పెట్టారు. ప్రతి గ్రామం లో సమర్ధత, ఇష్టత ఉన్న వారిని కమిటీ లో చేర్చి నూతన కమిటీ ఎన్నిక చేసినట్లు జనార్దన్ తెలిపారు. తాళ్లపూడి మండల ఆర్య వైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్దన్ రావు సూచనలతో,అధ్యక్షులు గా అప్పన రాజా,ఉపాధ్యక్షులు గా కొండూరి ప్రసాద్, మండా శ్రీనివాస రావు, కొత్త చినబాబు కార్యదర్శి గా గోకవరపు మాణిక్యం సహా కార్య దర్శులు గా కొత్త నాని,కోశాధికారి గా కొల్లేపర అయ్యప్ప మరికొంత మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నిక అయ్యారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. జనార్దన్ రావు ఏర్పాటు చేసిన నూతన కమిటీ లో తమకు ప్రాతి నిధ్యం కల్పించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సమావేశం లో రైస్మిల్లర్ల జిల్లా సంఘ సహ కార్యదర్శి కొండూరి సుధాకర్, గోకవరపు సూరిబాబు, కొండూరు ప్రసాద్, అప్పన చంద్ర గుప్తా, గోకవరపు మాణిక్యం, తదితరులు పాల్గోన్నారు.

## ఏలేశ్వరం న్యాయవాది బాధ జాన్ బాబు ఆకస్మిక మృతి

–ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ సంతాపం.



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం కి చెందిన న్యాయవాది బాధా జాన్ బాబు (45) మృతికి ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ సోమవారం సంతాపం తెలిపారు. ఏలేశ్వరం లో నివాసం ఉంటూన్నా న్యాయవాది బాధ జానుబాబు సోమవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా శ్వాసకోసవ్యాధితో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్తో పాటు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు జాన్ బాబు ఇంటికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాన్ బాబు ప్రతిభ గల న్యాయవాదే కాక మృదుస్వభావి అని కొనియాడారు. ఆయన వెంట ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొల్లా వీర్రాజు అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు పూర్వపు అధ్యక్షులు చలంకూరి రామకృష్ణ బొగతా శివ న్యాయవాదులు పిల్లి బలరాముడు కాళీ ప్రసాదరావు బొంగుళూరి మధుబాబు పలివెల నాగేంద్ర పలువురు న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ త్రో బాల్ పోటీలో ప్రక్కిలంక కుర్రోడు




ప్రజా భూమి ప్రతినిధి–తాళ్లపూడి

ప్రక్కిలంక కుర్రోడు ప్రేముల ఫణిభూషణ్ (19) 47 వ జాతీయ త్రో బాల్ ఛాంపియన్ 2025 పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నాడు. 12 వ నెంబరు జెర్సీ ధరించి ఆటలో క్రీడాకారునిగా పాల్గొంటున్నాడు. తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామానికి చెందిన ప్రేముల రమేష్ శ్రీమతి అబీదాదంపతుల కుమారుడు ఫణిభూషణ్ సామాన్య దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి. తాళ్లపూడి పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదివాడు. గుంటూరు ఏ.పి.ఆర్.డి.సి.కాలేజీలో బీఎస్సీ కోర్సు చదువుతున్నాడు . క్రీడలపై ఆసక్తితో త్రో బాల్ క్రీడలో నైపుణ్యం సాధించి నేషనల్ ఛాంపియన్ పోటీల్లో పాల్గొనే అదృష్టాన్ని దక్కించుకున్నాడు. కోచ్ టి.ఎస్.ఎన్ కుమార్ మంచి శిక్షణ ఇస్తున్నట్టు ఫణిభూషణ్ తెలిపారు.డిసెంబర్ 31న జరిగే ఫైనల్ పోటీల్లో అర్హత పొందడానికి జరిగే లీగ్ మ్యాచుల్లో ఆడుతున్న ఫణి భూషణ్ విజయం సాధించాలని మండలంలోని క్రీడాభిమానులు కోరుకుంటూ శుభాకాంక్షలు అందిస్తున్నారు. స్వయంగా అభినందించి ప్రోత్సహించాలనుకునేవారు 9390153146 నెంబరుద్వారా తెలియజేయవచ్చు

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన అమలాపురం టీడీపీ నేతలు.

ప్రజా భూమి ప్రతినిధి–అమలాపురం



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమి తులైన గుత్తులసాయి, గంధం పల్లంరాజు తదితరులు సోమవారం అమరావతిలోని సీఎం కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నేతలు ముఖ్యమంత్రి తో అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, తాడి నరసింహారావు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సుందర సీతారామ చంద్రస్వామి వారి తెప్పోత్సవం







ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

రెండో భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని పురాతన పుణ్యక్షేత్రమైన, శ్రీరామగిరి గ్రామం వద్ద, శబరీ గోదావరి సంఘము తీరములో వెలసియున్న సుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయం వద్ద, ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిపై మేళ తాళాలతో, భక్తుల రామనామ స్మరణలతో, కోలాటాలతో, ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తమాచార్యులు వేదమంత్రోచ్ఛారణలతో భక్తుల రామనామస్మరణలతో కొండపై నుంచి గోదావరి నది ఒడ్డు వరకు శ్రీరామ్ గిరి పురవీధుల్లో ఊరేగింపుగా స్వామి వారిని తీసుకొని వచ్చి తెప్పోత్సవం కు సిద్ధం చేసిన లాంచీలో ఉంచి తెప్పోత్సవం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. శ్రీ సుందర సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఉత్సవాలు సందర్భంగా తొమ్మిది రోజుల పాటు భక్తులకు స్వామి వారు ప్రతి రోజూ వేరువేరు అవతారాలలో దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు, గ్రామంలోను, గోదావరి నది రేవు వద్ద పరిసరాలను శుభ్రం చేయించారు. సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు గోదావరి నదిలో స్వామి వారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహాలను పుష్పాలతో అలంకరించి, లాంచిని రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి, స్వామివారిని తెప్పలపై ఉంచి నదిలో విహరింపచేసారు. ఈ దృశ్యం భక్తుల మనసులను ఆకట్టుకుంటుంది, భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. స్థానిక పోలీసులు ఈ తెప్పోత్సవం కార్యక్రమానికి బందోబస్తు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పెందుర్తి సుదర్శన్ రావు, నాళ్లారపు సత్యనారాయణ, కోట్ల రామ్మోహన్ రెడ్డి, ఆలయ ధికారులు సాయిబాబు, కూటమి నాయకులు గ్రామస్తులు ఆత్మకూరు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పృహ కోల్పోయిన గుర్తు తెలియని మహిళ వైద్యం అందిస్తూ ఉండగా మృతి..

ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం



మండలంలోని చూచిరేవుల గ్రామంలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని ప్రతిరోజూ భిక్షాటన చేసుకునే ఆమె స్థానిక కాటా జనార్ధన్ రావు ఇంటి ముందు ఉన్న చెట్టు కింద గృహ కోల్పోయి ఉండటం చూసిన అక్కడివారు సర్పంచ్ సెక్రటరీ కి సమాచారం అందించడంతో వారు ఆమెను పరిస్థితిని గమనించి పోలీస్ వారికి సమాచారం అందించారు పోలీస్ వారు అక్కడికి చేరుకొని ఆమెను వెనువెంటనే 108 సహాయంతో కోతులు గుట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తూ ఉండగా ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు మృతురాలి వయసు సుమారు 56 నుంచి 60 సంవత్సరాలు ఉండవచ్చునని ఎవరికైనా ఏమైనా తెలిసి ఉంటే మృతదేహాన్ని గుర్తించి సమాచారం అందించాలని అలాగే వారి బంధువులు ఉంటే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తీసుకువెళ్ళవలసిందిగా ఎస్ఐ బొడ్డు రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసు వారు మృతదేహం ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్టు వారు తెలియజేశారు.

## ఉత్తమ కార్యకర్తగా అవార్డు అందుకున్న రాము..

### పార్టీ ఎవరిని మర్చిపోదు ఎమ్మెల్యే..




ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం..

మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి డాష్ బోర్డు నుంచి ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న బూత్ ఇన్చార్జి హెచ్ రాము ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించిన వారిని పార్టీ గుర్తించి ఎంతో మంచి అవార్డు ను అందించడం మనకు ఎంతో ఆనందమని ప్రతి ఒక్క కార్యకర్త ఇదే విధంగా పార్టీకి పనిచేయాలని ప్రతి ఒక్కరూ విభేదాలను విడిచి పార్టీ కోసం పార్టీ ఆశయాల కోసం పనిచేసిన వారిని పార్టీ ఎప్పుడూ మర్చిపోదని అవార్డు వచ్చిన వారికి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోటకూరి వెంకన్న,హెచ్ రవి, షఫీ ఉల్లా, మారపాక శీను తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

- మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు
- రెండు మండలాలతో రెవిన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు
- ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందనే వైసీపీ చేసిన విష ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో రామచంద్రపురం, కె గంగవరం మండలాలుతో పాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో వైఎస్ఆర్సిపి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి తెరపడినట్టు అయింది. గత కొంతకాలంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించిన సంగతి విధితమే. తాజాగా క్యాబినెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యధావిధిగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం,( ఆర్డీవో ), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## "ప్రజల సేవలో ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి.

### వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి–మంగళగిరి

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎన్నికల హామీలన్నీ వేగంగా అమలు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్డీయే సర్కార్ సహకారంతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొత్తగా నియమించిన పార్లమెంటరీ స్థాయి అధ్యక్షులతో టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు మేరకు రేపు, ఎల్లుండి ప్రతీ ఒక్క నాయకులు ప్రజలు వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను నాయకులందరికీ తెలియజేశారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం చేశామన్నారు. సుమారు రూ.10,090 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ప్రయాణ భారం తగ్గించామన్నారు. అలాగే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమా చేసినట్లు పేర్కొన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద రూ.50,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే మత్స కారులు, ఆటో డ్రైవర్లు, నేతన్నల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే డీఎస్సీ, కానిస్టేబులు పోస్టులు భర్తీ చేశామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' తో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం చేస్తున్నామన్నారు. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం చేశామన్నారు. అవకాశాలను భట్టి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తుందని.. అందరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. "ప్రజల సేవలో ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలని సూచించారు. మై టీడీపీ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును తెలుసుకోవాలని పేర్కొన్నారు.

#### విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు

టెలి కాన్ఫరెన్స్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియాల్సిన అవసరం నాయకులపై ఉందని అభిప్రాయపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందన్నారు. విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం – అభివృద్ధి రెండు కళ్లతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకెళ్తున్నట్లు వివరించారు.

## అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవకులు తరహా విధానం

- రెవెన్యూ సేవలు సులభంగా అందాలి... సర్వేలో తప్పిదాలు దొర్లకూడదు
- మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ-వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ."రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాలయాల్లో సేవలు చేసే వారిని గుర్తించాలి. వారి జాబితాను సిద్ధం చేయాలి.. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే... కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా చేయాలి.

#### ధాన్యం కొనుగోళ్లల్లో ఫిర్యాదులు రాకూడదు

భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి... ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా... పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే–పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోండి. ఎక్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.